# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి, సంపుటి : 01, సంచిక : 201, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) మంగళవారం - 01 - అక్టోబర్ - 2024


# లంచాలకు తావు లేకుండా బదిలీలు

## :-డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



- ప్రజా ప్రయోజనం, అభివృద్దే లక్ష్యాలుగా కూటమీ ప్రభుత్వ పాలన జరుగుతోందన్న పవన్ కల్యాణ్
- బదిలీల్లో అధికారుల ప్రతిభ, సమర్థత, నిబంధనలు కొలమానాలుగా తీసుకున్నామని చెప్పిన పవన్
- ఆరోపణలు ఉన్న అధికారులకు కీలక పోస్టులు ఇవ్వలేదన్న పవన్ కల్యాణ్

అమరావతి : పంచాయతీరాజ్ శాఖలో బదిలీలు పారదర్శకంగా .. లంచాలకు తావు లేని విధంగా పూర్తి చేశామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

2లో

---

### లడ్డూ వ్యవహారంలో మూడు బృందాలుగా విడిపోయి దర్యాప్తు చేస్తున్నాం: సిట్ చీఫ్ సర్వశ్రేష్ట త్రిపాఠి


2

- తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం
- సిట్ ఏర్పాటు చేసిన ఏపీ ప్రభుత్వం
- గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి నేతృత్వంలో సిట్ దర్యాప్తు

---

### అన్యమతస్తుడైన ఏపీ గవర్నర్ తిరుమలలో డిక్లరేషన్ ఇచ్చారా ..


2

- టీడీపీ, బీజేపీపై మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజం
- తెలంగాణ బీజేపీ నాయకురాలిపై నాని ఆగ్రహం
- రైలులో భజన చేసుకుంటూ వచ్చిందంటూ నాని ఫైర్
- అన్యమతస్థుడిని డిక్లరేషన్ లేకుండా మోదీ ఎలా తీసుకువెళ్లారని బీజేపీ నేతలు ప్రశ్నించారా అంటూ నాని ఆగ్రహం

---

### నస్రల్లాను తుదముట్టించిన ఆపరేషన్ జరిగిందిలా...


2

- హిజ్బొల్లా చీఫ్ టార్గెట్ గా బాంబు దాడులు
- విమానంలో అమెరికా వెళుతూ అధికారులతో నెతన్యాహు చర్చలు
- ఐరాస లో ప్రసంగానికి ముందు అనుమతినిచ్చిన ఇజ్రాయెల్ ప్రధాని

---

### కాన్పూర్ టెస్ట్: వాన దెబ్బకు మూడో రోజు ఆట కూడా రద్దు



- కాన్పూర్ లో టీమిండియా ఐ బంగ్లాదేశ్ రెండో టెస్టు
- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న టీమిండియా
- 3 వికెట్లకు 107 పరుగులు చేసిన బంగ్లాదేశ్
- తొలి రోజే వర్షం కారణంగా నిలిచిన ఆట
- ఇప్పటిదాకా ఆట మళ్లీ మొదలు కాని వైనం

అమరావతి: టీమిండియా, బంగ్లాదేశ్ జట్ల మధ్య కాన్పూర్ లో జరుగుతున్న మూడో టెస్టుకు వరుణుడు అడ్డంకిగా మారాడు. తొలి రోజు ఆట నుంచే ప్రభావం చూపిస్తున్న వర్షం... మిగతా..2లో

---

### పాకిస్థాన్ కర్మ ఫలం అనుభవిస్తోంది.. ఐరాసలో జైశంకర్ కీలక వ్యాఖ్యలు


2లో

- సీమాంతర ఉగ్రవాదం విధానం ఎన్నటికీ విజయవంతం కాదని వెల్లడి
- దాని ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరిక
- పీవోకే నుంచి పాక్ బలగాలు వెళ్లిపోతే అన్ని సమస్యలకూ పరిష్కారం

ఢిల్లీ : పాకిస్థాన్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితికి కారణం ఆ దేశ స్వయం కృతాపరాధమేనని, మిగతా..2లో

---

### 1908లో నిజాం రాజు ఇండ్లు కూలగొట్టలే.. కానీ రేవంత్ కూలగొడుతున్నడు.. హరీశ్‌రావు ఫైర్


2

- కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాధితులు నినాదాలు
- స్కూళ్లలో, హాస్టల్స్‌లో టాయిలెట్స్ లేక ఆడపిల్లలు ఇబ్బందులు పడుతుంద్రు
- నీ దగ్గర పైసలు ఎక్కువుంటే ముందు వాటిని నిర్మించండి

---

### సునీతా విలియమ్స్‌ను తీసుకొచ్చేందుకు ఐఎస్ఎస్‌కు బయలుదేరిన నాసా- స్పేస్ఎక్స్ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్




- 8 రోజుల ప్రయోగాల కోసం జూన్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన సునీతా విలియమ్స్, బారీ విల్‌మోర్
- బోయింగ్ స్టార్ లైనర్‌లో లోపాల కారణంగా అక్కడే చిక్కుకుపోయిన వ్యోమగాములు
- వారిని తీసుకొచ్చేందుకు చేసిన ప్రయత్నాలు విఫలం
- ఇప్పుడు క్రూ-9 వ్యోమగాములతో బయలుదేరిన స్పేస్ఎక్స్ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్
- వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఇందులోనే సునీతా, విల్‌మోర్ వెనక్కి

ఢిల్లీ : అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో చిక్కుకున్న వ్యోమగామి సునీతా విలియమ్స్‌ను వెనక్కి తీసుకొచ్చేందుకు

---

### ఏపీలో లడ్డూ.. తెలంగాణలో హైడ్రా.. రచ్చరచ్చ

- ఏపీలో చంద్రబాబు అధికారం చేపట్టారు
- టిజీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు
- రెండు రాష్ట్రాలనూ పెద్ద ఎత్తున పడిన వర్షాలు, వరదలు అతలాకుతలం చేశాయి
- అక్రమార్కులు ఇష్టారాజ్యంగా కబ్జాలు చేసి నిర్మాణాలు చేపట్టారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం
- హైడ్రాకు పేద, పెద్ద అనే తేడా లేదని రుజువు చేసింది




హైదరాబాద్ : రెండు అంశాలపై ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలు అట్టుడుకుతున్నాయి. రెండు రాష్ట్రాల్లోనూ కొత్త ప్రభుత్వాలు కొలువుదీరాయి. ఐదేళ్ల తరువాత మరోసారి ఏపీలో చంద్రబాబు అధికారం చేపట్టారు. తెలంగాణలో దశాబ్ద కాలం తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇక్కడర రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఇద్దరికీ వచ్చి రాగానే

ఒక్కరితో మొదలైన హైడ్రాకు ఇప్పుడు పదుల సంఖ్యలో తోడయ్యారు
ఏపీలో గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం కొనసాగింది. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులు ఆయనకు తోచిన విధంగా నిర్ణయాలు తీసుకున్నారు. అందులోనూ.. తిరుమల కూడా ఆ సమయంలో చర్చకు దారితీసింది. కొండ మీద అన్యమత ప్రచారం చేస్తున్నారని, టీటీడీ బోర్డులోనూ అన్యమతస్తులను నియమించారంటూ చాలా వరకూ విమర్శలు వచ్చాయి. అలాగే జగన్ హయాంలో కావాలనే హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయనే అపవాదు కూడా ఉంది. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కూడా ఎన్నోరకాల ఆరోపణలు చేసింది.

మిగతా..2లో

---

### దేవుడిపై ఒట్లు వేసి ఇప్పుడు సప్పుడు జేస్తలే.. రుణమాఫీపై ఈటల రాజేందర్ విమర్శలు


2లో

- పిల్లి గంతులు వేస్తూ దిక్కులు చూస్తున్నారే తప్ప చప్పుడు చేయడం లేదు
- ప్రభుత్వం రాగానే రుణమాఫీ చేస్తానని చెప్పారు
- హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వరకు రుణమాఫీ చేయలేదన్నారు

---

### మహిళల ఆరోగ్య సంరక్షణకు

# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఆదివారం గచ్చిబౌలి స్టేడియం వేదికగా పింక్ పవర్ రన్ 2024 కార్యక్రమం
- బ్రెస్ట్ క్యాన్సర్ పై మహిళలకు అవగాహన కల్పించేందుకు పింక్ రన్ ఏర్పాటు
- గచ్చిబౌలి స్టేడియం నుండి విప్రో సర్కిల్, టీఎన్జీఓ కాలనీ మీదుగా రన్ కొనసాగింది




శేరిలింగంపల్లి : మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి సాధికారతతో పాటు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిస్తామని మిగతా..2లో

---

## 10 రోజుల్లో మీరే చూస్తారు: శరద్ పవార్

- మరోసారి తామే అధికారం చేపడతామని బీజేపీ-ఏక్ నాథ్ షిండే వర్గాలు నమ్మకంగా చెబుతున్నాయి
- అధికారాన్ని సాధించాలంటే 145 సీట్లు సాధించాల్సి ఉంటుంది
- ఎన్సీపీకి చెందిన కొందరు మాజీ ఎమ్మెల్యేలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు
- ప్రతి తాలూకాలో సర్వేలు నిర్వహిస్తున్నట్లు శరద్ పవార్ వెల్లడి

2లో



ఢిల్లీ : మహారాష్ట్ర రాజకీయం వేడెక్కింది. రోజురోజుకు ప్రత్యర్థి పార్టీల నేతలు ఒకరిపై మరొకరు విమర్శలు గుప్పించుకుంటున్నారు. కచ్చితంగా తాము అధికారంలోకి మిగతా..2లో

## లడ్డూ వ్యవహారంలో మూడు బృందాలుగా విడిపోయి దర్యాప్తు చేస్తున్నాం: సిట్ చీఫ్ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

అమరావతి : తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారంలో సిట్ రెండో రోజు కూడా విచారణ షురూ చేసింది. తిరుపతిలోని పోలీస్ గెస్ట్ హౌస్ లో సిట్ సభ్యులు మరోసారి సమావేశం అయ్యారు. గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి నేతృత్వంలోని సిట్ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి విచారణ కొనసాగించాలని నిర్ణయించారు. డీఐజీ గోపీనాథ్ జెట్టి, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, అడిషనల్ ఎస్పీ వెంకటరావు నేతృత్వంలో దర్యాప్తును ముందుకు తీసుకెళ్లనున్నారు. విచారణలో భాగంగా... సిట్ అధికారులు టీటీడీ ప్రొక్యూర్ మెంట్ జీఎం ఇచ్చిన ఫిర్యాదులోని అంశాలను పరిశీలించారు. టీటీడీ బోర్డు దగ్గర్నుంచి, ఇతర అధికారులు, సిబ్బంది పాత్ర వరకు సమగ్రంగా దర్యాప్తు చేయాలని నిర్ణయించారు. సిట్ అధికారుల్లోని ఓ బృందం తమిళనాడులోని దుండిగల్ వెళ్లి, టీటీడీకి నెయ్యి సరఫరా చేసే ఏఆర్ ఫుడ్స్ సంస్థను పరిశీలించనుంది. మరో బృందం తిరుమలలోని లడ్డూ పోటు, విక్రయ బృందాలను, లడ్డూ తయారీకి ఉపయోగించే ముడిసరుకులను పరిశీలించనుంది. లడ్డూ తయారీలో పాల్గొంటున్న శ్రీవైష్ణవులను సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు. మరో బృందం టీటీడీ పరిపాలనా భవనంలో విచారణ చేపట్టనుంది. నెయ్యి కొనుగోలు, సరఫరా అంశాల్లో టీటీడీ, ఏఆర్ ఫుడ్స్ డెయిరీ మధ్య జరిగిన ఒప్పందాలను పరిశీలించనుంది. కాగా, ఇవాళ పోలీస్ గెస్ట్ హౌస్ లో భేటీ అనంతరం సిట్ అధికారులు టీటీడీ ఈవో జె.శ్యామలరావును కలిశారు. తిరుపతిలోని ఈవో బంగ్లాలో ఈ సమావేశం జరిగింది. అనంతరం, సిట్ చీఫ్ సర్వశ్రేష్ఠ త్రిపాఠి మీడియాతో మాట్లాడారు. లడ్డూలో ఉపయోగించే నెయ్యి కల్తీ వ్యవహారంపై లోతైన దర్యాప్తు చేస్తామని చెప్పారు. దీనిపై తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసును సిట్ కు బదిలీ చేస్తున్నట్టు తెలిపారు. నెయ్యి సరఫరా చేసిన ఏఆర్ ఫుడ్స్ డెయిరీపై విచారణ చేపడతామని వెల్లడించారు. సిట్ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి విచారణలో పాలుపంచుకుంటారని ఐజీ వివరించారు. కల్తీ నెయ్యికి బాధ్యులైన ప్రతి ఒక్కరినీ విచారిస్తామని, దీనిపై నివేదిక సమర్పించడానికి కాలపరిమితి ఏమీ లేదని స్పష్టం చేశారు.

## నస్రల్లాను తుదముట్టించిన ఆపరేషన్ జరిగిందిలా...

ఢిల్లీ : 'ఆపరేషన్ న్యూ ఆర్డర్'.. హిజ్బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను తుదముట్టించేందుకు ఇజ్రాయెల్ చేపట్టిన ఆపరేషన్ ఇది. నస్రల్లా కదలికలపై నెలల తరబడి నిఘా పెట్టిన ఇజ్రాయెల్.. ఎప్పటికప్పుడు సమాచారం సేకరించింది. పక్కాగా ప్లాన్ చేసి బాంబుల వర్షం కురిపించి నస్రల్లాను అంతం చేసింది. ఈ దాడిలో ఇజ్రాయెల్ వాయుసేనకు చెందిన 69వ స్క్వాడ్రన్ పాల్గొంది. హట్‌జెరిమ్ ఎయిర్‌బేస్ కేంద్రంగా పనిచేసే ఈ స్క్వాడ్రన్ ను 'హామర్స్' అని కూడా వ్యవహరిస్తారు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న వారిలో సగం మంది రిజర్విస్టులే.. అంటే పూర్తిస్థాయిలో సైనికులు కాదు. ప్రత్యేక సందర్భాలు, ఆపరేషన్లు చేపట్టినపుడు ఇజ్రాయెల్ బలగాలు వీరి సేవలను ఉపయోగించుకుంటాయి. మిగతా సమయాల్లో వారు సాధారణ జీవితం గడుపుతుంటారు. నస్రల్లా కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం అందుతున్నప్పటికీ ఇజ్రాయెల్ దాడులను వాయిదా వేస్తూ వచ్చింది. నెతన్యాహు మంత్రివర్గంలో కొంతమంది వ్యతిరేకించడమే దీనికి కారణమని తెలుస్తోంది. 'ఆపరేషన్ న్యూ ఆర్డర్' పై సుదీర్ఘంగా చర్చ జరిగిందని, సోమవారం మొదలైన ఆపరేషన్ ప్లానింగ్ బుధవారం జోరందుకుందని సమాచారం. ఐరాస సమావేశాల కోసం నెతన్యాహు అమెరికా వెళుతూ విమానంలో కూడా దీనిపై చర్చలు జరిపారట.. ఇక న్యూయార్క్ లో జరిగిన జనరల్ అసెంబ్లీలో పాల్గొన్న నెతన్యాహు.. సభలో ప్రసంగించే ముందు నస్రల్లాపై బాంబు దాడికి బలగాలకు అనుమతిచ్చారు. లెబనాన్ లో నస్రల్లాపై దాడులు చేయడానికి హామర్స్ స్క్వాడ్రన్ ఎఫ్ -15 రామ్ ఫైటర్ జెట్స్ ను ఉపయోగించింది. ఈ ఆపరేషన్ నేపథ్యంలో హాట్ జెరిమ్ ఎయిర్ బేస్ కు కొత్త కమాండింగ్ ఆఫీసర్ ను నియమించారు. బ్రిగేడియర్ జనరల్ అమిచయ్ లెవనె పర్యవేక్షణలో హామర్స్ స్క్వాడ్రన్ ఆపరేషన్ న్యూ ఆర్డర్ చేపట్టింది. హిజ్బొల్లా ప్రధాన కార్యాలయంపై దాడులకు ఎఫ్ - 15 ఫైటర్ జెట్లు బయలుదేరి వెళ్లాయి. టార్గెట్ పై సెకనుకు రెండు బాంబుల చొప్పున 80 బాంబులను జార విడిచాయి. దీంతో క్షణాలలోనే ఆరు భారీ భవంతులు నేలమట్టమయ్యాయి. అమెరికా సమకూర్చిన బాంబులనే ఈ దాడిలో వాడినట్లు తెలుస్తోంది. అమెరికాలో తయారైన బీఎల్ యూ -109 బాంబులకు జేడామ్ ప్రిసిషన్ గైడెడ్ కిట్లు అమర్చి దాడి చేశారు. ఆపై సాయంత్రం వేళలో ఫైటర్ జెట్లు హాట్ జెరిమ్ ఎయిర్ బేస్ కు చేరుకున్నాయి.

## కాన్పూర్ టెస్ట్: వాన దెబ్బకు మూడో రోజు ఆట కూడా రద్దు

మొదటి పేజి తరువాయి

నిన్న రెండో రోజు ఆటను పూర్తిగా తుడిచిపెట్టేసింది. ఇవాళ కూడా ఇక్కడి గ్రీన్ పార్క్ స్టేడియం వర్షంతో తడిసి ముద్దవడంతో మూడో రోజు ఆట సైతం ఒక్క బంతి పడకుండానే రద్దయింది. ఈ మ్యాచ్ లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బంగ్లాదేశ్ జట్టు తొలి ఇన్నింగ్స్ లో 3 వికెట్లకు 107 పరుగులతో ఆడుతున్నప్పుడు నిలిచిపోయిన ఆట... మళ్లీ మొదలుకాలేదు. ఇవాళ మధ్యాహ్నం కూడా మైదానాన్ని పరిశీలించిన అంపైర్లు... ఆట కొనసాగించడం సాధ్యం కాదని తేల్చేశారు.

## పాకిస్థాన్ కర్మ ఫలం అనుభవిస్తోంది.. ఐరాసలో జైశంకర్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

కర్మ ఫలం అనుభవిస్తోందని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. ఎవరు చేసుకున్న కర్మ వారు అనుభవించాల్సిందేనని అన్నారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే విధానం ఎన్నటికీ విజయవంతం కాబోదని జోస్యం చెప్పారు. ఈమేరకు ఐక్యారాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 79వ సెషన్ లో జైశంకర్ ప్రసంగించారు. జమ్మూకశ్మీర్ పై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలను జైశంకర్ ఖండించారు. పీవోకే సమస్యకు చర్చల ద్వారా పరిష్కారం లభించదని, అక్కడి నుంచి పాక్ బలగాలు వెళ్లిపోవడం ఒక్కటే ఈ సమస్యకు పరిష్కారమని తేల్చిచెప్పారు. పొరుగు దేశాలపై పాక్ ప్రయోగిస్తున్న సీమాంతర ఉగ్రవాదం ఇప్పుడు ఆ దేశంపైన కూడా ప్రభావం చూపిస్తోందని జైశంకర్ అన్నారు. దీని ఫలితమే పాక్ లో కనీవినీ ఎరగని ఆర్థిక సంక్షోభం ఏర్పడిందన్నారు. రాజకీయాలతో మతోన్మాదాన్ని ప్రేరిపిస్తున్న ఆ దేశంలో తీవ్రవాదం, దాని ఎగుమతులలోనే జీడీపీని కొలవాలని అన్నారు.

## అన్యమతస్తుడైన ఏపీ గవర్నర్ తిరుమలలో డిక్లరేషన్ ఇచ్చారా ..

అమరావతి: తెలంగాణకు చెందిన బీజేపీ నాయకురాలిపై ఏపీ మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని ధ్వజమెత్తారు. తెలంగాణ బీజేపీ నుండి ఒకామె భజన చేసుకుంటూ తిరుమలకు వచ్చిందని, ఇది దిక్కుమాలిన తనమని దుయ్యబట్టారు. ఆమె ఆసుపత్రిలో భజన చేసుకోవాలని హితవు పలికారు. బిల్లుల పేరుతో ఆసుపత్రిలో దోచుకుంటూ రైలులో భజన చేసుకుంటూ వచ్చిందని, ఆమె ఆసుపత్రిలో హిందువులకు రూపాయి తగ్గించిందా అంటూ మండిపడ్డారు. ఆమె ఆసుపత్రి బాగోతాలు తెలియవా అని ప్రశ్నించారు. తిరుమల డిక్లరేషన్ పై నాని స్పందిస్తూ గతంలో మోదీతో పాటు ఏపీ గవర్నర్ సైతం తిరుమలకు వెళ్లారని, ఆయన డిక్లరేషన్ ఇచ్చారా అని ప్రశ్నించారు. అన్యమతస్థుడిని డిక్లరేషన్ లేకుండా మోదీ ఎందుకు తీసుకువెళ్లారని బీజేపీ నేతలు ప్రశ్నించారా అని నిలదీశారు. హైందవ మతాన్ని, దేవుడిని నమ్మేవాడు బూట్లు వేసుకుని పూజలు చేస్తాడా అని ప్రశ్నించారు. బూట్లు వేసుకుని చంద్రబాబు పూజలు చేశారని, అందుకు సంబంధించి అనేక వీడియోలు, ఫోటోలు సాక్ష్యాలుగా ఉన్నాయన్నారు. అటువంటి ఆయనను గురించి పవన్ మెచ్చుకోలుగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. హిందూత్వంపై మాట్లాడే బాబు తన తల్లిదండ్రులు చనిపోతే తలవెంట్రుకలు ఎందుకు తీయించుకోలేదని నాని ప్రశ్నించారు. ఎవరు ఏమి పాటిస్తున్నారు.. వారు మాట్లాడుతున్న భాష ఏమిటి అంటూ నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల వెంకన్నపై నమ్మకం లేకుండానే జగన్ మెట్లెక్కి నడుచుకుంటూ వెళ్లి దర్శనం చేసుకొని వచ్చారా అని అడిగారు.

## 1908లో నిజాం రాజు ఇండ్లు కూలగొట్టలే.. కానీ రేవంత్ కూలగొడుతున్నడు.. హరీశ్‌రావు ఫైర్




హైదరాబాద్ : మూసీ, హైడ్రా బాధితులకు అండగా బీఆర్ఎస్ పార్టీ తన పోరాటాన్ని వేగవంతం చేసింది. హైదర్‌షాకోట్‌లో మూసీ బాధితుల ఇండ్లను పార్టీ నేతలు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, గంగుల కమలాకర్‌తో పాటు పలువురు నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా మూసీ బాధితులకు బీఆర్ఎస్ నేతలు ధైర్యం చెప్పారు. మీకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాధితులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. 1908లో వరదలొచ్చిన నిజాం రాజు ఇండ్లు కూలగొట్టలే.. కానీ రేవంత్ నిజాం కంటే దారుణంగా వ్యవహరిస్తున్నాడు. బలిసినోళ్లకు ఒక న్యాయం.. పేదోడికి ఒక న్యాయమా..? మీకు ఇబ్బంది వస్తే.. తెలంగాణ భవన్‌కు రండి.. 24 గంటలు తలుపులు తెరిచే ఉంటాయని హరీశ్‌రావు స్పష్టం చేశారు. అర్ధరాత్రి వచ్చినా.. మీకు ఆశ్రయమిస్తామని బాధితులకు హరీశ్‌రావు భరోసానిచ్చారు. అత్యవసరమైతే ఫోన్ చేయండి.. పదిహేను నిమిషాల్లో మీ ముందుంటాం.. రేవంత్‌రెడ్డి బయటకొచ్చి బాధితులకు భరోసా ఇవ్వు.. మౌనం వీడి మూసీ సుందరీకరణ మానుకో. స్కూళ్లలో, హాస్టల్స్‌లో టాయిలెట్స్ లేక ఆడపిల్లలు ఇబ్బందులు పడుతుండ్రు. నీ దగ్గర పైసలు ఎక్కువుంటే ముందు వాటిని నిర్మించండని హరీశ్‌రావు సూచించారు. గాంధీ ఆస్పత్రిలో మందులు లేవు.. ముందు అవి కొని, పేదలకు మెరుగైన వైద్యం అందించండని రేవంత్‌కు హరీశ్‌రావు సూచించారు. రేవంత్.. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజల ఉసురు పోసుకోకు. మొద్దు నిద్ర పోతున్న రేవంత్ రెడ్డిని తట్టి లేపేందుకే మేమంతా మీ ముందుకొచ్చినం. ఆపదొస్తే ఫోన్ చేయండి.. అర్ధగంటలో మీ ముందుంటా అని హరీశ్‌రావు పేర్కొన్నారు

# ఏపీలో లడ్డూ.. తెలంగాణలో హైడ్రా.. రచ్చరచ్చ

మొదటి పేజి తరువాయి




ఎద్ద పెద్ద టాస్కులే ఎదురయ్యాయి. ఇటీవల రెండు రాష్ట్రాలనూ పెద్ద ఎత్తున పడిన వర్షాలు, వరదలు అతలాకుతలం చేశాయి. వాటి బారి నుంచి కాస్త కోలుకున్నాయో లేదో ఇప్పుడు రెండు ప్రభుత్వాలు కూడా పెద్ద పరీక్షను ఎదుర్కొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో తిరుమల లడ్డూ వివాదం.. తెలంగాణలో హైడ్రా ఇష్యూ.. రచ్చ రేపాయి. ఏపీలో గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం కొనసాగింది. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులు ఆయనకు తోచిన విధంగా నిర్ణయాలు తీసుకున్నారు. అందులోనూ.. తిరుమల కూడా ఆ సమయంలో చర్చకు దారితీసింది. కొండ మీద అన్యమత ప్రచారం చేస్తున్నారని, టీటీడీ బోర్డులోనూ అన్యమతస్తులను నియమించారంటూ చాలా వరకూ విమర్శలు వచ్చాయి. అలాగే జగన్ హయాంలో కావాలనే హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయనే అపవాదు కూడా ఉంది. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కూడా ఎన్నోరకాల ఆరోపణలు చేసింది. తిరుమలపై జరుగుతున్న అన్యమత ప్రచారంపై గళమెత్తారు. ఇదిలా ఉండగా.. ఐదేళ్ల తరువాత చంద్రబాబు మరోసారి అధికారం చేపట్టారు. ఇప్పుడు తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో తిరుమల లడ్డూ వివాదం రాజుకుంది. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు వినియోగించారని పెద్ద ఎత్తున దుమారం రేపింది. వైసీపీ ప్రభుత్వం హయాంలోనే లడ్డూ తయారీలో ఈ నెయ్యిని వినియోగించారని టీడీపీ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఇప్పటికే పలు శాంపిల్స్ టెస్టుల కోసం పంపించగా ప్రాథమికంగానూ నిర్ధారణ అయినట్లు చెప్తోంది. దాంతో అప్పటి నుంచి రాష్ట్రంలో రాజకీయంగా సవాళ్లు, ప్రతిసవాళ్లకు దారితీసింది. తమ హయాంలో తీసుకున్న నెయ్యి కాదని వైసీపీ చెబుతుండగా.. దొంగ టెస్టులు, దొంగ ల్యాబ్ రిపోర్టులతో టీడీపీ నాటకాలాడుతోందని ఆరోపిస్తోంది. అవసరమైతే ఎలాంటి విచారణకైనా సిద్ధమంటూ చెప్పుకొచ్చారు. అటు ఈ వివాదాన్ని చంద్రబాబు చాలా వరకు సీరియస్ తీసుకున్నారు. తిరుమలను అపవిత్రం చేశారంటూ భగ్గుమన్నారు. ఎంతో దైవంగా కొలిచే తిరుమల శ్రీవారిని అపవిత్రం చేశారంటూ ఆరోపించారు. దోషులను వదిలబోమన్నారు. అందులోభాగంగా విచారణ నిమిత్తం సిట్‌ను కూడా ఏర్పాటు చేశారు. నిన్నటి నుంచి ఈ వివాదంపై సిట్ విచారణ కొనసాగుతోంది. మరోవైపు.. ఈ వివాదం ఇరు పార్టీల మధ్య వివాదం రేపడమే కాకుండా.. దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులు, శ్రీవారి అభిమానులు కలత చెందారు. అలాగే.. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ చాలా వరకు నిరసనలు కొనసాగాయి. ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అంతేకాదు.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టి ఆలయాలను శుద్ధి చేసే కార్యక్రమం చేపట్టారు. ఇటు తెలంగాణలోనూ పలు చోట్ల శుద్ధి కార్యక్రమాలు సాగాయి. దేవుడా క్షమించు.. అంటూ పూజలు జరిగాయి. అయితే.. లడ్డూలో వాడిని నెయ్యి ఎవరి హయాంలో తీసుకొచ్చారు..? ఎవరు కొనుగోలు చేశారు..? ఎవరి వల్ల లడ్డూలో వాడాల్సి వచ్చింది...? అనేది పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం ఈ వివాదం ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఇక.. తెలంగాణకు వచ్చేసరికి ప్రస్తుతం హైడ్రా హవా నడుస్తోంది. తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ హైదరాబాద్. ప్రపంచస్థాయి గుర్తింపు పొందిన ఈ మహానగరం ఏటా వర్షాకాలం వచ్చిందంటే చాలు వణికిపోతోంది. ఇందుకు కారణాలూ లేకపోలేదు. చెరువులు, కుంటలు, నాలాలు కబ్జాలు చేసి అక్రమ కట్టడాలు కట్టడం వల్ల ఈ దుస్థితి నెలకొందనేది అందరికీ తెలిసిందే. అయితే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ కట్టడాలను ప్రోత్సహించిందని, దాంతో అక్రమార్కులు ఇష్టారాజ్యంగా కబ్జాలు చేసి నిర్మాణాలు చేపట్టారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. నగర వరదల బారిన పడి ఇబ్బందులు పడడానికి ప్రధాన కారణం ఈ కబ్జాలేనని పది నెలల క్రితం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి భావించారు. దాంతో ఈ అక్రమ కట్టడాలను ఉపేక్షించొద్దు అంటూ నిర్ణయించారు. ఆ వెంటనే కేబినెట్‌లో చర్చించి హైడ్రా వ్యవస్థకు రూపకల్పన చేశారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడడమే లక్ష్యంగా.. అక్రమ కట్టడాలను నేలకూల్చడమే టార్గెట్‌తో ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారు. కబ్జాదారుల నుంచి ప్రభుత్వ ఆస్తులను రికవరీ చేసేందుకు ఏర్పాటైన హైడ్రాకు.. కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి రంగనాథ్‌ను కమిషనర్‌గా నియమించారు. దాంతో ముఖ్యమంత్రి లక్ష్యం మేరకు హైడ్రా రెండు నెలలుగా తన కార్యకలాపాలు కొనసాగిస్తూ వస్తోంది. ముందుగా హైదరాబాద్ నగరం వరకే దాని పరిధిగా అనుకున్నప్పటికీ.. తరువాతి వచ్చిన డిమాండ్ లేదా చెరువుల కాపాడే నేపథ్యంలో ఔటర్ రింగ్ రోడ్డు వరకు కూడా విస్తరించారు. ఒక్కరితో మొదలైన హైడ్రాకు ఇప్పుడు పదుల సంఖ్యలో తోడయ్యారు. రెవెన్యూ, పోలీస్ తదితర డిపార్టుమెంట్ల నుంచి పదుల సంఖ్యలో సిబ్బందిని కేటాయించారు. అలాగే.. ఔట్ సోర్సింగ్ సిబ్బందిని కూడా నియమించబోతున్నారు. దాంతో హైడ్రా మరింత స్ట్రాంగ్ అయింది. అలాగే.. ఇటీవల జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, రెవెన్యూ, ఇరిగేషన్ విభాగాల నుంచి పలు అధికారాలను హైడ్రాకు బదలాయిస్తూ కేబినెట్‌లో నిర్ణయించారు. దాంతో హైడ్రాకే సర్వాధికారాలు కట్టబెట్టారు. దీంతో హైడ్రా మరింత దూకుడుగా సాగుతోంది. ఇప్పటివరకూ హైడ్రా ఆధ్వర్యంలో వందల సంఖ్యలో ఇళ్లను నేలమట్టం చేశారు. అక్రమ కట్టడాలను కూల్చారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మించిన వాటిని కూల్చుతూ ప్రభుత్వ ఆస్తులను రికవరీ చేసింది. అందులో భాగంగా సినీనటుడు నాగార్జునకు చెందిన 'ఎన్' కన్వెన్షన్‌ను సైతం కూల్చి సంచలనం రేపింది. అంటే.. హైడ్రాకు పేద, పెద్ద అనే తేడా లేదని రుజువు చేసింది. హైడ్రా విషయమై ఇప్పుడు రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాల మధ్య యుద్ధం కొనసాగుతోంది. అక్రమ కట్టడాలను కూల్చివేయడం మంచిదే అయినప్పటికీ.. పేదల జోలికి వస్తే ఊరుకునేది లేదని బీజేపీ, బీఆర్ఎస్ పక్షాలు వార్నింగ్ ఇస్తున్నాయి. మూసీ నదిని ప్రక్షాళన చేసే క్రమంలో దాని చుట్టుపక్కల ఉన్న కట్టడాలను నేలకూల్చేందుకు ప్రభు త్వం నిర్ణయించింది. మూసీ ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మార్చేందుకు సిద్ధపడింది. దాంతో ఇప్పుడు బాధితుల నుంచి ఒక్కసారిగా నిరసనలు భగ్గుమంటున్నాయి. వారికి పార్టీలు కూడా మద్దతుగా నిలుస్తున్నాయి. బాధితులంతా కలిసి తెలంగాణ భవన్‌కు వెళ్లడంతో ఈ రచ్చ మరింత పీక్స్‌కు చేరింది. వారికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అటు బీజేపీ నేతలు కూడా ఈ అంశంపై స్పందించారు. పేదల ఇళ్లను కూల్చడమే అభివృద్ధా అంటూ నిలదీశారు. అయితే.. మూసీ బాధితుల కోసం 15వేల డబుల్ బెడ్‌రూంలను రెడీ చేశామని, భూచట్టం ప్రకారం పరిహారం సైతం ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ కొంత మంది బాధితులు మాత్రం ససేమిరా అం టున్నారు. దాంతో వారి నిరసనలతో హైడ్రా కూడా కాస్త వెనక్కి తగ్గింది. నిన్నటి నుంచి అక్కడ కూల్చివేతలు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ తాత్కాలికంగా వాయిదా వేసు కుంది. మొత్తానికి తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు హైడ్రా వివాదం చర్చకు దారితీసింది. ఇరు రాష్ట్రాల్లోనూ రాజకీయాలు ఈ రెండు అంశాలపైనే తిరుగుతున్నట్లు చెప్పొచ్చు.

## దేవుడిపై ఒట్లు వేసి ఇప్పుడు సప్పుడు జేస్తలే.. రుణమాఫీపై ఈటల రాజేందర్ విమర్శలు

హైదరాబాద్ : ఎన్నికలకు ముందు రైతులకు రుణమాఫీ చేస్తామని దేవుళ్లపై ఒట్లు పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయమంటే పిల్లి గంతులు వేస్తూ దిక్కులు చూస్తున్నారే తప్ప చప్పుడు చేయడం లేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఆదివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడిన ఆయన.. రేవంత్ రెడ్డితో సహా సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఖర్గే 6 గ్యారంటీలు ఇచ్చారని, ఇంకా ఒక అడుగు ముందుకు వేసి రుణాలు లేని రైతులు వెంటనే బ్యాంకుకు వెళ్లి రుణం తీసుకోవాలని, ప్రభుత్వం రాగానే రుణమాఫీ చేస్తానని చెప్పారన్నారు. హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వరకు రుణమాఫీ చేయలేదన్నారు. రైతులకిచ్చిన హామీలను నెరవేర్చేలా.. ప్రభుత్వం మెడలు వంచి ఒత్తిడి తీసుకురావాలనే లక్ష్యంతో సోమవారం ఉదయం 11 గంటల నుంచి మంగళవారం ఉదయం 11 గంటల వరకు 24 గంటలపాటు ఇందిరాపార్క్ దగ్గర రైతు దీక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ధర్నాలో పెద్ద ఎత్తున రైతులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, బీజేపీ నాయకులందరూ పాల్గొంటారని వెల్లడించారు.

నమ్మకం పోతుందని మొదలు పెట్టి..



రేవంత్ రెడ్డి అబద్ధాలే జీవితంగా బ్రతుకుతున్నారని ఈటల విమర్శించారు. రైతన్నలకు నష్టం చేస్తే మంచిది కాదనే సోయి రేవంత్ రెడ్డికి లేదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, రేవంత్ రెడ్డి మాటలు చూస్తే ఇవి అమలు చేసే విధంగా కనిపించడం లేదన్నారు. ప్రభుత్వం మెడలు వంచడానికి మీ పక్షాన మేము చేస్తున్న దీక్షకు తరలిరావాలని రైతులకు పిలుపునిచ్చారు. ఘట్ కేసరిలో 1206 మంది రైతులు రుణం తీసుకుంటే ఇంకా 1006 మందికి రుణమాఫీ కాలేదు. పూడూరు సొసైటీలో కూడా రుణమాఫీ కాలేదన్నారు. రుణమాఫీ విషయంలో ప్రజల్లో నమ్మకం పోతుందన్న క్రమంలో మిగతా అన్ని కార్యక్రమాల నిధులు ఆపి రైతు రుణమాఫీ మొదలుపెట్టారని అందులోనూ రకరకాల నిబంధనలతో దాన్ని తగ్గించే ప్రయత్నం చేయబోతే రైతుల ఆగ్రహానికి తోక ముడిచి అందరికీ ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం 17వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని ఒక ప్రకటన చేశారు తప్ప ఇప్పటివరకు ఎంత రుణమాఫీ అయిందనేది అధికారుల దగ్గర కూడా లెక్కలేదన్నారు. రుణమాఫీ జరగలేదని మేడ్చల్లో ఎంపీడీవో ఆఫీసులో ఒక రైతు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. రైతులకు భరోసా కల్పించేందుకు భారతీయ జనతా పార్టీ ప్రజాప్రతినిధులందరూ కలిసి ఇందిరాపార్క్ దగ్గర దీక్ష చేస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రెస్ మీట్ లో బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంఎల్ఏ పాల్వాయి హరీష్, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## లంచాలకు తావు లేకుండా బదిలీలు

మొదటి పేజి తరువాయి




కూటమి ప్రభుత్వ పాలన వంద రోజులు దాటిన సందర్భంగా పవన్ కల్యాణ్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజా ప్రయోజనం, అభివృద్ధే లక్ష్యాలుగా కూటమి ప్రభుత్వ పాలన జరుగు తోందని చెప్పారు. తాను చేపట్టిన శాఖల్లో పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని నిశ్చయించుకున్నానని తెలిపారు. సీఎం చంద్రబాబు సైతం రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రితపక్షపాతం లేకుండా ప్రజలకు మేలు చేసేలా పని చేస్తుందని చెప్పారన్నారు. అందుకు అనుగుణంగా బదిలీల్లో అధికారుల ప్రతిభ, సమర్థత, నిబంధనలు కొలమానాలుగా తీసుకున్నామన్నారు. ప్రజా ప్రతినిధులు, సహచర మంత్రుల నుండి వచ్చిన సిఫార్సులు కూడా నిర్దేశించుకున్న కొలమానాలకు అనుగుణంగా ఉంటేనే పరిగణనలోకి తీసుకోవాలని తెలిపానన్నారు. ఏ దశలోనూ బదిలీల సిఫార్సుల్లో ఆర్థిక లావాదేవీలు లేకుండా చూసుకున్నామని తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి అధికారులకు మాత్రమే డ్వామా పీడీ, ఏపీడీ, జడ్పీ సీఈవో పోస్టులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. రాయలసీమలోని ఓ జిల్లాలో ఒక అధికారి చేరి రెండు దశాబ్దాలు దాటినా జిల్లా స్థాయి పోస్టు చేయలేదని తన దృష్టికి రాగా ఆయనకు తగిన పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆరోపణలు ఉన్న అధికారులకు కీలక పోస్టులు ఇవ్వలేదని పవన్ కల్యాణ్ తెలిపారు.

## సునీతా విలియమ్స్‌ను తీసుకొచ్చేందుకు ఐఎస్ఎస్‌కు బయలుదేరిన నాసా-స్పేస్ఎక్స్ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్

మొదటి పేజి తరువాయి



నాసా-స్పేస్ఎక్స్ మిషన్ బయలుదేరింది. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా)కు చెందిన క్రూ-9 వ్యోమగాములు నిక్‌హేగ్ (కమాండర్), రోస్‌కోమోస్ కాస్మోనాట్ అలెగ్జాండర్ గోర్బునోవ్ (మిషన్ స్పెషలిస్ట్)లతో ఆదివారం ఐఎస్ఎస్‌కు బయలుదేరింది. ఫ్లోరిడాలోని కేప్‌కెనావెరల్ నుంచి నింగికి ఎగసిన స్పేస్ఎక్స్ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ ఆ తర్వాత విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశించింది. ప్రస్తుతం అది ఐఎస్ఎస్ దారిలో ఉందని, ఐదు నెలల సైన్స్ మిషన్ కోసం వెళ్లిన కొత్త వ్యోమగాములు ఆదివారం ఆర్బిటింగ్ ల్యాబ్‌కు చేరుకున్నారని ఎక్స్ ద్వారా నాసా వెల్లడించింది. భారతీయ కాలమానం ప్రకారం నేటి మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో ఐఎస్ఎస్‌తో స్పేస్‌క్రాఫ్ట్ డాకింగ్ అవుతుంది. సునీతా విలియమ్స్, బారీ విల్‌మోర్ ఇందులోనే వచ్చే ఏడాది ఫిబ్రవరిలో భారత్ చేరుకుంటారు. నిజానికి ఈ మిషన్ ప్రయోగం గురువారమే చేపట్టాల్సి ఉండగా అమెరికాలో బీభత్సం సృష్టిస్తున్న తుపాను కారణంగా వాయిదా పడింది. సునీతా విలియమ్స్, విల్‌మోర్ ఇద్దరూ కేవలం ఎనిమిది రోజుల కోసమే ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. అయితే, వారిని తీసుకెళ్లిన బోయింగ్ స్టార్‌లైనర్‌లో సాంకేతిక లోపాల కారణంగా, మానవ ప్రయాణానికి అనుకూలంగా లేకపోవడంతో వారిని అక్కడే వదిలేసి వెనక్కి వచ్చింది. దీంతో జూన్ 5 నుంచి వారు అక్కడే గడుపుతున్నారు.

## మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకుగాను తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఎంఈఐఎల్ (మెయిల్) ఫౌండేషన్, సుధా రెడ్డి ఫౌండేషన్ సంయుక్తంగా ఆదివారం గచ్చిబౌలి స్టేడియం వేదికగా పింక్ పవర్ రన్ 2024 కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ పింక్ రన్ ను ఉదయం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జెండా ఊపి ప్రారంభించగా బహుమతులను సీఎం రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యమే కుటుంబాలకు బలమని, సమాజ శ్రేయస్సుకు అదే పునాది అన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణ, సంక్షేమం కోసం రాష్ట్రంలో మరిన్ని ఆసుపత్రులు నిర్మిస్తామని, సంబంధిత వ్యవస్థలను బలోపేతం చేస్తామని తెలిపారు. బ్రెస్ట్ క్యాన్సర్ పై మహిళలకు అవగాహన కల్పించేందుకు పింక్ రన్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను సీఎం అభినందించారు. పక్షి ఆకృతిలో అతిపెద్ద మానవహారంగా ఏర్పడిన వాలంటీర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు, పలువురు వైద్యులు, సుధా రెడ్డి ఫౌండేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

జెండాఊపి రన్ ప్రారంభించిన మంత్రి దామోదర

రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన పింక్ రన్ ను ఉదయం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జెండా ఊపి ప్రారంభించారు. ఒకేసారి 3కె, 5కె, 10 కె రన్ నిర్వహించారు. ఈ రన్ లో 5 వేల మందికి పైగా రన్నర్స్ పాల్గొన్నారు. గచ్చిబౌలి స్టేడియం నుండి విప్రో సర్కిల్, టీఎన్జీఓ కాలనీ మీదుగా రన్ కొనసాగింది. పింక్ మారథాన్ లో ఇంత పెద్ద మొత్తంలో రన్నర్స్ పాల్గొనడం వరల్డ్ రికార్డు అని నిర్వాహకులు తెలిపారు. ఈ మారథాన్ లో పాల్గొన్న వారికి న్యూట్రీషన్ కిట్స్ పంపిణీ చేశారు.

## 10 రోజుల్లో మీరే చూస్తారు: శరద్ పవార్

మొదటి పేజి తరువాయి



వస్తామనే ధీమాను మహావికాస్ అఘాడీ కూటమి వ్యక్తపరుస్తోంది. మరోసారి తామే అధికారం చేపడతామని బీజేపీ-ఏక్‌నాథ్ షిండే వర్గాలు నమ్మకంగా చెబుతున్నాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించక పోయి నప్పటికీ ప్రచారాన్ని మాత్రం ముమ్మరం చేశాయి. ఈ తరుణంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధినేత శరద్ పవార్ కీలక ప్రకటన చేశారు. రానున్న పది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కూటమి సీట్ల పంపకాన్ని పూర్తిచేస్తుందన్నారు.

గెలుపు మాత్రమే ప్రామాణికం

బారామతిలో ఆయన పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారాన్ని సాధించాలంటే ప్రతిపక్ష కూటమి బలంగా, ఐకమత్యంగా ఉండాలన్నారు. ఎన్సీపీకి చెందిన కొందరు మాజీ ఎమ్మెల్యేలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. వారు రానున్న ఎన్నికల్లో గెలవరని స్పష్టం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీలో మొత్తం 288 స్థానాలున్నాయి. అధికారాన్ని సాధించాలంటే 145 సీట్లు సాధించాల్సి ఉంటుంది. అభ్యర్థులను ఎంపిక చేయడంలో వారికున్న గెలుపు అవకాశాలను మాత్రమే ప్రామాణికంగా తీసుకుంటామని, వేరే ఏ ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకోబోమని తేల్చిచెప్పారు.

ఎవరైతే బాగుంటుంది

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ, ఉద్ధవ్ థాక్రే శివసేన కలిసి మహావికాస్ అఘాడీగా ఏర్పడ్డాయి. కూటమి అధికారంలోకి రావాలంటే ప్రతి పార్టీకి చెందిన కార్యకర్త నిబద్ధతగా పనిచేయాలని, తమ పార్టీ పోటీలో లేనిచోట ఇతర పార్టీలకు మద్దతివ్వాలన్నారు. స్థానికంగా ప్రజల అభిప్రాయాలు ఎలా ఉన్నాయనే విషయం తెలుసుకునేందుకు ప్రతి తాలూకాలో సర్వేలు నిర్వహిస్తున్నట్లు శరద్ పవార్ వెల్లడించారు. అభ్యర్థులు ఎవరైతే గెలవగలుగుతారు అనే అంశంపై ఆయన కార్యకర్తల అభిప్రాయాన్ని సేకరించారు. మొన్న జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ప్రదర్శించిన పనితీరునే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ప్రదర్శించాలని కార్యకర్తలకు శరద్ పవార్ సూచించారు.

శుభోదయం
మంగళవారం - 01 -అక్టోబర్-2024

# పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా చూడాలి

## మాసోత్సవ ముగింపులో పాల్గొన్న ఆనందబాబు



భట్టిప్రోలు, (శుభోదయం న్యూస్): చిన్నపిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహార లోపం లేకుండా జాగ్రత్తలు పాటించాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు.కొల్లూరు మండలం ఎంపీడీవో



కార్యాలయం నందు న్యూట్రిషన్ మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆనందబాబుపాల్గొని గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు,చిన్న పిల్లలకు అన్నప్రాసన, మహోత్సవాల లో ఆనందబాబు పాల్గొని మాట్లాడుతూ పిల్లలకు రెండు సంవత్సరాలు వచ్చేవరకు పోషక ఆహారం ఇవ్వకపోతే ఏం జరుగుతుందో చిన్నపిల్లల తల్లులకు



వివరించే బాధ్యత మీ మీద ఉందని ఆనందబాబు తెలిపారు.ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ద్వారా చిన్నపిల్లలకు ఏ వయసులో ఏ ఆహారం ఇస్తే వారు ఎదుగుదల బాగుంటుందనేదిఈ ప్రాజెక్టు ఉద్దేశమన్నారు.పోషక ఆహారం సరిగా అందించలేక పోతే అనేక వైకల్యాలతో పిల్లల అభివృద్ధి దెబ్బ తినడమే కాకుండా వారి పిల్లల కూడా ఇలాంటి పోషకాహార లోప ఇబ్బందులు కలిగే అవకాశం ఉందన్నారు.వీటి గురించి ప్రతి ఒక్కరికి వివరించి వారిని చైతన్య పరచాలని తెలిపారు.గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు మంచి పోక పోషక ఆహారం అందించే విధంగా అంగన్వాడి టీచర్లు పనిచేయాలన్నారు.పోషక ఆహారం ఎలా తయారీ చేయాలి స్టాల్స్ పెట్టి వివరించారు ఇలాగే ఉత్సాహంతో పనిచేచి పౌష్టిక ఆహార లోపం లేకుండా చూడాలని,అంగవైకల్యం బారిన పడకుండా ఈ రాష్ట్రంలో పిల్లల్ని చూడాలన్నారు. ప్రభుత్వం తరఫున ఎలాంటి సహకారం కావాలన్నా కూడా అందిస్తామన్నారు.

# విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ



భట్టిప్రోలు, (శుభోదయం న్యూస్): కృష్ణానది వరద ప్రభావిత ప్రాంతాలలోని చింతమోటు,పెసర్లంక, పెదలంక ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు దాతలు స్టీల్ వాటర్ బాటిల్స్ అందించారు.విశ్రాంత చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్ కంటాక్స్- బివి గోపీనాథ్ ఐఆర్ఎస్ అందించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొడాలి లక్ష్మీకాంతరావు, మండల విద్యాశాఖ అధికారి ఎన్ దేవరాజ్, పెసర్లంక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె మహబూబ్ బాషా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు వి సురేష్ కుమార్,పి శేఖర్ బాబు,టి శ్రీనివాసరావు,వి సత్యనారాయణ,వి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సహాయకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం



భట్టిప్రోలు, (శుభోదయం న్యూస్): స్త్రీశిశు సంక్షేమ శాఖ బాపట్ల జిల్లా వారి ఆదేశాల మేర, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అమృతలూరు పరిధిలో అంగన్వాడీ కేంద్రాలలో సహాయకులు(ఆయా) పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవచ్చని అమృతలూరు ప్రాజెక్ట్ అధికారి జి విజయలక్ష్మి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా భట్టిప్రోలులో విలేకరులతో ఆమె మాట్లాడుతూ వేమూరు మండలం వేమూరు(5)ఓసి ఆయా పోస్టు ఖాళీగా ఉన్నదని, పెరవలిపాలెం(3)యస్ సి ఆయా పోస్టు, కొల్లూరు మండలం జువ్వలపాలెం(2)లో యస్ సి ఆయా పోస్టు, భట్టిప్రోలు మండలంలో భట్టిప్రోలు(5)బిసి బి ఒక పోస్టు,పల్లెకోనలో (2) బి సి ఏ ఒక పోస్టు, కోళ్ల పాలెం (2) లో ఎస్ సి ఒక పోస్టు ఖాళీగా ఉన్నాయని ఈ పోస్టులకు దరఖాస్తు చేయదలచిన వారు అక్టోబర్ 10వ తేదీ లోపు అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో పని వేళలలో దరఖాస్తులు అందించాలని ఆమె తెలిపారు.

# పౌష్టికాహారం తల్లి బిడ్డ ఆరోగ్యానికి క్షేమం!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యం క్షేమంగా ఉంటుందని ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ మల్లీశ్వరి అన్నారు. పౌష్టికాహార మాసోత్సవ (సెప్టెంబర్) ముగింపు సమావేశం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిడిపిఓ మల్లీశ్వరి



మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని తద్వారా తల్లికి పుట్టబోయే బిడ్డకు ఎంతో శ్రేయస్కరమన్నారు. అదేవిధంగా క్రమం తప్పకుండా ఆకుకూరలు, పాలు, పండ్లు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు ఆహారంలో తీసుకోవాలన్నారు. ప్రధానంగా పరిసరాల, వ్యక్తిగత పరి శుభ్రత విషయంలో జాగ్రత్తలు వహించాలని, పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా సకాలంలో అన్ని రకాల టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాతయ్య, కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి సూపర్వైజర్లు షేక్ సైదాబీ, జి జ్యోతి, పి భారతి, ఆర్ సత్యవతి, ఎల్ విజయ, షేక్ రిజ్వానా, కుసుమ మరియు 50 మంది తల్లులు, కిషోరి బాలికలు,అంగన్వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కనిగిరి అటవీశాఖ అధికారిగా ఉమామహేశ్వర్



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): ప్రకాశంజిల్లా కనిగిరి అటవీశాఖ అధికారిగా తుమ్మల ఉమామ హేశ్వర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.కనిగిరి అటవీశాఖ అధికారిగా వున్న కే .రామిరెడ్డి కావలి బదిలీ అయినందున ఉదయగిరి నుండి కనిగిరికీ తుమ్మ ల ఉమ మహేశ్వర్ రెడ్డి రావడం జరిగింది. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అటవీశాఖ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు.

# కనిగిరి నూతన ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి



కనిగిరి ఆర్సి ఇంచార్జ్,(శుభోదయం న్యూస్):కనిగిరి నూతన ఆర్డీవో గా జి.కేశవర్ధన్ రెడ్డి ఆర్డీవో కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి డివిజన్లోని అందరికీ అందుబాటులో ఉండి నా దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని అందుకు ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. డివిజన్లోని సమస్యలను తెలుసుకొని వీలైనంత త్వరగా పరిష్కరించుటకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు..

# దామచర్ల సత్యకు యోగ మిత్ర మండలి సన్మానం!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): యోగ మిత్ర మండలి అధ్యక్షులు సిద్ధ సూర్య ప్రకాష్ వారి మిత్ర మండలి సభ్యుల ఆధ్వర్యంలో, నూతనంగా పదవిని అలంకరించిన రాష్ట్ర మారీ టైం బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్యకు సోమవారం మిత్రమండలి సభ్యులు శాలువా పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. మండల పరిధిలో వల్లూరు గ్రామానికి సమీపంలో గల ఢిల్లీ హైవే ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ మాట్లాడుతూ దామచర్ల సత్య ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యోగ మిత్ర మండల సభ్యులు మరియు టిడిపి పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది.

# పశువుల ఆసుపత్రి మంజూరుకు ఆదేశాలు జారీచేసిన ఎమ్మెల్యే కాకర్ల



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):వరికుంటపాడు మండలం లోని తూర్పు రొంపిదొడ్ల తదితర గ్రామాల ప్రజలు పశువుల ఆసుపత్రి మంజూరు కొరకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఆయన స్పందిస్తూ సిఫార్సు లేఖతో ప్రతిపాదనలు సిద్ధం చేయమని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి రమేష్ నాయక్ ను ఆదేశించారు. అందులో భాగంగా యువ నాయకులు మాజీ మండల తెలుగు యువత ప్రచార కార్యదర్శి మారినేని రామకృష్ణ సోమవారం నాడు నెల్లూరులోని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ నాయక్ కు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సిఫార్సు లేక తో కూడిన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మారినేని రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా పశువుల ఆసుపత్రి మంజూరు కొరకు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించిన గత వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పాడి రైతులకు అది కలగానే మిగిలిపోయింది అని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్న యువ నాయకులు విద్యావంతులు శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహాయ సహకారాలతో త్వరలోనే ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు అవుతుందని అన్నారు. సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరిస్తున్న కాకర్ల సురేష్ ను ఉదయగిరి నియోజకవర్గం ప్రజలు అభినందిస్తున్నారు.

# చిన్న పవనిలో గర్భిణీలకు శ్రీమంతం చేస్తున్న దృశ్యం

## ఘనంగా మహా పోషణ ముగింపు కార్యక్రమం



లింగసముద్రం, (శుభోదయం న్యూస్ ): లింగసముద్రం మండలంలోని పెద్దపవని సెక్టార్ పరిధిలోని చిన్నపవని 1,2,3 అంగన్వాడి కేంద్రాలలో ఉలవపాడు సిడిపిఓ అరుణ ఆదేశాల మేరకు పోషణ మహా ముగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపవని సెక్టార్ సూపర్వైజర్ నాగలక్ష్మి మాట్లాడుతూ గర్భం దాల్చిన ప్రతి మహిళ వెంటనే అంగన్వాడీ కేంద్రాలలో పేరు నమోదు చేసుకోవాలని అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రక్తహీనత నివారించడానికి ప్రతిరోజు క్యారెట్,బొప్పాయి,టమోటా,బీట్రూట్,ఆకుకూరలు, బాలు గుడ్లు కూరగాయలు తీసుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతం,ఏడు నెలల పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టర్ పరిధిలోని అంగనవాడి కార్యకర్తలు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, ఏఎన్ఎం,సచివాలయ సిబ్బంది,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పామూరులో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని నెల్లూరు రోడ్డులో (కొత్త హైవే రోడ్డులో) పామూరు గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ సిద్ధవటం వెంకటేశ్వర్లు తండ్రి గురవయ్య (45) అనుమానాస్పద రీతిలో మృతి చెందినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు లు తమ సిబ్బందితో ఘటన




ప్రాంతానికి వెళ్లి వివరాలు సేకరించారు. వారు ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వగా ఒంగోలు నుంచి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృందాలు ఘటన ప్రాంతానికి వచ్చి వేలిముద్రలు సహకరించారు. డాగ్ ఆ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఘటనపై విచారణ జరిపి కేసు నమోదు చేస్తామని అన్నారు. పోస్టుమార్టం రిపోర్టులో పూర్తి వివరాలు తెలుస్తాయని ఆయన అన్నారు.

# టిడిపి నాయకులందరు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలి..

## టిడిపి మండల నాయకులు తిరుపాల్ నాయుడు, వెంకట్రామ చౌదరి



తుగ్గలి, సెప్టెంబర్ 30 (శుభోదయం న్యూస్ ):మండలం లోని టిడిపి నాయకులందరూ సచివాలయ ఉద్యోగులతో కలిసి మంగళవారం జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, టిడిపి మండల ఉపాధ్యక్షులు వెంకట్రామ చౌదరి లు తెలిపారు. సోమవారం తిరుపాల్ నాయుడు, వెంకట్రామ చౌదరి లు మాట్లాడుతూ తమ గ్రామాలలోని అన్ని ఏరియాలలో కవర్ అయ్యే విధంగా లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటికీ వెళ్ళీ పెన్షన్లు పంపిణీ చేయాలన్నారు. మండలంలో మొత్తం 7,650 మంది పింఛన్ల లబ్ధిదారుల కు రూ 3,23,89,500 లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛన్ ల లబ్ధిదారులకు రూ 4 వేలు అందివ్వడం జరుగుతుందనే విషయాన్ని గ్రామాల్లో ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ ప్రజా సమస్యల పరిష్కరించేందుకు నిత్యం కృషి చేస్తున్నారని తెలిపారు.

# ఆయుష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




భట్టిప్రోలు,(శుభోదయం న్యూస్):మండల కేంద్రం భట్టిప్రోలు లోని అదే పల్లి గ్రామంలో ఏపీ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో రామ మందిరం వద్ద ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యశాల ఇన్చార్జి డాక్టర్ నాగసుధ పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో అంటు వ్యాధులు మలేరియా డెంగ్యూ వైరల్ వ్యాధులు వ్యాప్స్ ఉన్నందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కాలంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ శిబిరంలో సుమారు 176 మంది పరీక్షించి సీజనల్ మరియు సాధారణ వ్యాధులకు సంబంధించిన మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యశాల కాంపౌండర్ జి విజితేంద్ర, ఎం ఎన్ ఓ ప్రసాద్ రావు, ఆశా కార్యకర్త కే రమణ, సోషల్ వర్కర్ వి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు

## బ్యాడ్మింటన్,వాలీ బాల్ లో జిల్లా స్థాయి పోటీలకు ఎన్నికైన విజన్ విద్యార్థులు....



యాడికి సెప్టెంబర్ 30( శుభోదయం న్యూస్):మండల కేంద్రంలో వెలసిన విజన్ విద్యాసంస్థ ల విద్యార్థులు కె.జ్యోతి బ్యాడ్మింటన్ అండర్ -17 విభాగం నందు తాలూకా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది...అలాగే బ్యాడ్మింటన్ బాలుర విభాగంలో యన్.మహమ్మద్ రుత్విక్ అండర్ - 17 నందు జిల్లా స్థాయి పోటీలకు ఎన్నిక కావడం జరిగింది...వాలీ బాల్ అండర్ - 17 విభాగం నందు బి. త్రిషిత,బి.రాజవర్ధన్ జిల్లా స్థాయి పోటీలకు ఎన్నిక కావడం యాడికి మండలం గర్వించదగ్గ విషయం అని విజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్ పేర్కొన్నారు... ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను విజన్ విద్యాసంస్థల బృందం అమర్,శేఖర్, రాయుడు,కోటి,దాదా,ధను,ఓంకార్, లత,లక్ష్మి, నాజియా, పుష్ప,మీనా,విమల,దివ్య,గౌరీ,వర్షిణి, రంగ స్వామి అభినందించారు

### మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా

## సిద్ధవటంలో ఘనంగా అన్న ప్రసాదాలు



సిద్ధవటం, సెప్టెంబర్ 30( శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని సిద్ధపటం ఎగువపేట పోలీస్ స్టేషన్ సమీపంలో గౌస్ భాషా కూల్డ్రింక్స్ షాపు ఎదురుగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల్లో భాగంగా గౌస్ బాషా ఆధ్వర్యంలో దాదాపు 500 మందికి అన్న ప్రసాదాలు సమకూర్చారు ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నేత గౌస్ బాషా మాట్లాడుతూ ప్రతి ఏడాది ఇటువంటి కార్యక్రమాలు మా కుటుంబ సభ్యుల తరపున జరుపుకుంటున్నాము మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల్లో ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమని ప్రతి ఒక్కరికి అల్లా అనుగ్రహం ఉండాలని గ్రామంలో హిందూ ముస్లిం సోదరులు ఐక్యత భావంతో కలిసిమెలిసి స్నేహపూర్వకంగా ఉండాలని గౌస్ బాషా పేర్కొన్నారు ఇటువంటి కార్యక్రమాలు చేసేటప్పుడు కులమత బేధములు లేకుండా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి కార్యక్రమాన్ని పూర్తి చేశామన్నారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిత్య పూజ కూనకు వెళ్లే రహదారిలో... దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న పాదాచార్యులు



సిద్ధవటం, సెప్టెంబర్ 30 (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని లంకమల్ల అభయారణ్యంలో వెలిసిన స్వామి కోరకు వెళ్లే రహదారిలో వన్నాటి పల్లె గ్రామపంచాయతీ నందు అపరిశుభ్రత చెత్త పేరుకుపోవడంతో రహదారి పక్కన నిల్వ ఉంచడం వల్ల దుర్వాసనతో శివపార్వతుల దర్శనానికి వెళ్లే భక్తులకు మరియు పాదచారులకు ద్విచక్ర వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా తిప్పలు తప్పడం లేదని దుర్వాసనతోనే ముక్కు మీద వేలు వేసుకొని ప్రయాణిస్తున్నారని భక్తులు వాపోతున్నారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆ ప్రాంతంలో అపరిశుభ్రత పేరుకుపోవడంతో కుళ్ళి దుర్వాసన వెదజల్లుతుండడంతో శివ భక్తులకు చాలా ఆటంకం కలిగింది ప్రతి సోమవారం వివిధ గ్రామాలకు చెందిన భక్తులు జిల్లా నుంచి తరలివచ్చే భక్తులు తమ మొక్కలు తీర్చుకోవడానికి అదే రహదారిలో వెళ్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు సంబంధిత అధికారులు ఆ ప్రాంతంలోని చెత్తాచెదారంను తొలగించి భక్తులకు ఇబ్బందికరంగా లేకుండా తోడబడాలన్నారు దృష్టికి తీసుకెళ్లామని గ్రామ ప్రజల కోరారు.

## రోడ్డు ప్రమాదంలో చిన్నాభిన్నమైన కుటుంబానికి, గర్భిణిగా ఉన్న కుటుంబానికి స్వచ్ఛంద సేవ ఆర్థిక సాయం



సిద్ధవటం, సెప్టెంబర్ 30(శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని మాధవరం ఒకటి సెప్టెంబర్ 8వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదం మాధవరం గ్రామపంచాయతీ లోని వాసవి కళాశాల సమీపంలో జరిగిన ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన అతని మేనమామ కూడా తీవ్రమైన గాయాలతో చావు బతుకుల మధ్య తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో 21 రోజుల నుండి చికిత్స పొందుతున్నారని మన ఊరి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అవ్వరు రవిశంకర్ తెలిపారు 20 రోజుల నుండి వైద్యం చేయించుకోవడానికి ఖర్చులకు ఇబ్బందిగా ఉంటూ ఇప్పటికీ పూర్తి అప్పుల పాలవ్వడంతో శనివారం ఇంటికి తీసుకొచ్చారు అతని మేనమామ కూడా ఆదివారం మృతి చెందారు వీరి తండ్రి రమణ ఇతను సాయి మధుసూదన్ మృతి రిత్యా మంగలి షాప్ కడప శివారులో పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవారు అందులో భాగంగా వారి బ్రతుకు తెరువు కోసం ఒంటిమిట్ట మండలం ముకుందాశ్రమం డ్యూటీ కి ఆటోలో వెళుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ఇప్పుడు వీరి పరిస్థితి సంపాదించేవారు మృతి చెందడంతో మరొకరు మంచం పట్టడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నా ప్రస్తుతం ఆయన భార్యకు 7 నెలలు పూర్తి గర్భవతి మందులకు కూడా డబ్బులు లేక దిక్కుతోచని స్థితిలో కన్నీరు మున్నేరుగా ఏడుస్తూ సహాయమ అందించే దాతల కోసం ఎదురుచూస్తున్నారు ఈ కుటుంబానికి ఆదుకొని వారికి చేయూతనివ్వాలని మన ఊరి కోసం స్వచ్ఛంద సంస్థ తరపున చేతులు జోడించి అడుగుతున్నామని సమస్త చైర్మన్ అవ్వరు రవిశంకర్ కోరుచున్నారు. గ్రామపంచాయతీలో వాసవి కళాశాల సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే తండ్రిని కోల్పోయిన సాయి మధుసూదన్ తను అతని మేనమామ తీవ్రమైన గాయాలతో చావు బ్రతుకుల మధ్య తిరుపతిలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో దాదాపు 20 ఒక్క రోజుల నుండి చికిత్స పొందుతూ ఉన్నారు.

## సబ్ రిజిస్టర్ వాసుదేవ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఆకుపాటి



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నూతన సబ్ రిజిస్టర్ గా బాధ్యతలు చేపట్టిన వాసుదేవ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ మరియు ఆయన మిత్రులు.

## ఘనంగా మధుసూదన్ రావు జన్మదిన వేడుకలు నిర్వహించిన టిడిపి శ్రేణులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): ఉదయగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు జన్మదిన వేడుకలు పామూరు లోని ఆయన నివాసంలో మండల తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రావును జెడ్పిటిసి రావిళ్ల నాగేంద్ర, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ దేవనబోయిన మధు, గుర్రం గోపి, ఆరికొండ వెంకటరత్నం తదితర నాయకులు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు మానం కొండలరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు తాతపూడి లాబాన్, పాలకొల్లు విజయభాస్కర్ రెడ్డి, లార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి నూనె ప్రసాద్, ముజ్జే మస్తాన్ రావు, నందిపాటి ఆరోన్, పటాన్ నాయబ్ రసూల్, జానీ బాయ్, వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని 143 పంచాయితీలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పని చేయండి..!

### ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కాకర్ల సురేష్



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):ఉదయగిరి నియోజకవర్గం లోని 143 పంచాయతీలలో త్రాగునీటి ఎద్దడి నివారణే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం నెల్లూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జలసిరి ఎన్టీఆర్ సృజల స్రవంతి పథకాల గురించి వివరాలు సేకరించారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ జలసిరి ద్వారా నియోజకవర్గంలో రైతులకు అత్యధిక బోర్లు వేసేలా ప్రణాళిక చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ సృజల స్రవంతి ద్వారా అవసరమైన పంచాయతీలలో మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. క్లోరిన్ రహిత నియోజకవర్గంగా ఉదయగిరిని రూపుదిద్దేలా కృషి చేయాలని తెలిపారు.మూగజీవాల కోసం అవసరమైనచోట్ల బోర్లు వేసి చేతిపంపులు అమర్చాలన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో మంజూరై అసంతృప్తిగా మిగిలిపోయి ఉన్న ఎనిమిది మండలాల్లో ఉన్న మదర్ ప్లాంట్ల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వాటిని వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. తదితర అంశాలపై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ రాదయ్య, వింజమూరు డిఈఈ బి. భావనారాయణ, కలిగిరి ఏఈ ఈ ఎస్.కె మషోద్ అహ్మద్, జలదంకి ఏ ఈఈ ఏ. సతీష్ బాబు, కొండాపురం ఏఈఈ ఎస్.కె జిలాని భాష, దుత్తలూరు ఏ ఈఈ టి హరిత, వింజమూర్ ఏఈ కె వరప్రసాద్, వరికుంటపాడు ఏఈ ఆర్ హనీ నిశి, ఎస్ఆర్ పురం ఏ ఈ పి జగన్నాథం తదితరులు ఉన్నారు.

## కనిగిరి సబ్ రిజిస్టర్ వాసుదేవ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన పందిటి హరీష్



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నూతన సబ్ రిజిస్టర్ గా బాధ్యతలు చేపట్టిన వాసుదేవ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పామూరు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు టిడిపి నాయకులు పందిటి హరీష్ మరియు ఆయన మిత్రులు.

## ఎంపీడీవో శ్రీనివాసులును సన్మానించిన పలువురు ప్రముఖులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):పామూరు మండల ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తూ పొదిలికి బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో వి శ్రీనివాసులను స్థానిక కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన మొగుల్లూరు మధుసూదన్, నాని నాయుడు, భువనేశ్వరం ప్రవీణ్, పసుపులేటి రవి తదితరులు.

## పర్యాటక, టూరిజం శాఖ చైర్మన్ నూకసాని బాలాజీని సన్మానించిన కోటపాటి



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): విజయవాడలోని టూరిజం కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక, టూరిజం శాఖ చైర్మన్ నూకసాని బాలాజీ ని ఆయన కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర టిడిపి కార్యదర్శి, ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్ధన్ రావు. ఈ సందర్భంగా కోటపాటి జనార్ధన్ రావు మాట్లాడుతూ నూకసాని బాలాజీ ఆధ్వర్యంలో పర్యాటక ,టూరిజం శాఖ అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన అన్నారు.

## నేడే మెగా స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమం

### జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న దృశ్యం (పాత చిత్రం)

యాడికి, సెప్టెంబర్ 30 (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి గుడి వద్ద మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని సూర్య వెలుగు జాతీయ దినపత్రిక విలేకరి ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. జాతీయ రక్తదాతల దినోత్సవం మరియు సూర్య వెలుగు జాతీయ దినపత్రిక నాల్గవ వార్షికోత్సవ సందర్భంగా యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువతి, యువకులు, రక్తదాతలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ రక్తదాన కార్యక్రమంలో సేకరించిన రక్తం తల సేమియా పిల్లలకు ఉచితంగా అందించడం జరుగుతుందని అలాగే రక్తదాతలకు ఇచ్చే సర్టిఫికెట్ రాష్ట్రంలోని ఏ బ్లడ్ బ్యాంకులో అయినా వారికి రక్తం అవసరమైనప్పుడు ఒక యూనిట్ ని ఉచితంగా అందజేస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సేకరించిన రక్తాన్ని తాడపత్రి లోని సేవా బ్లడ్ సెంటర్ వారికి అందజేయడం జరుగుతుందని మొత్తం సేకరించిన రక్తంలో 30% అనంతపురం గవర్నమెంట్ హాస్పిటల్ వారికి అందజేస్తారని తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి రక్తదాన కార్యక్రమం మొదలవుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి.ఐ ఎం.ఈరన్న విచ్చేయనున్నారని తెలిపారు.యాడికి మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ రక్తదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సనాతన ధర్మాన్ని కాపాడాలని పూజలు నిర్వహించిన టిడిపి జనసేన నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):సనాతన ధర్మాన్ని కాపాడి, భవిష్యత్తు తరాలకు సనాతన ధర్మం యొక్క విశిష్టతను విలువలను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కూటమి శ్రేణులు అన్నారు. సోమవారం శ్రీ మదన వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో దీపారాధన, ఆలయ శుద్ధి, కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరమ పవిత్రమైన తిరుమల శ్రీనివాసుని ప్రసాదం లడ్డు లో కల్తీ చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో బండ్ల నారాయణ, దర్శి ఏడుకొండలు, ఎన్ సాంబయ్య, రామిశెట్టి సునీల్, దేవరపు మాల్యాద్రి, కటకం శివ, నరసింహారావు, మితికాల నారాయణ, ఆలయ వంశపారంపర్య ప్రధాన అర్చకులు నారాయణ%శీ% సత్యబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండల సమాఖ్య అధ్యక్షురాలిగా పి గంగాదేవమ్మ ఎంపిక



నల్లచెరువు, (శుభోదయం న్యూస్): మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా పి.గంగాదేవమ్మ ఎన్నికైంది.సోమవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఏ.పి.ఎం. రవీంద్ర ఆధ్వర్యంలో మండల సమాఖ్య 21 వార్షికోత్సవ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా 2023-24 సంవత్సరం ఆడిట్ నివేదికను ఏ.పి.ఎం రవీంద్ర సభ్యులకు వినిపించారు.2023-24 సంవత్సరంలో సమాఖ్య ఆదాయం రూ.8,67,122గా ఉందన్నారు.ఈ సంవత్సరం నికర ఆదాయం రూ.5,11,382 రావడం జరిగిందని తెలిపారు.అనంతరం మండల సమాఖ్య ప్రతినిధుల ఎన్నిక నిర్వహించారు.ఈ మండల సమాఖ్య ప్రతినిధుల ఎంపిక కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా పి.గంగా దేవమ్మ ఎంపిక కాగా,వి.మౌనికమ్మ కోశాధికారిగా,సి.రమణమ్మ ,కే.లక్ష్మీదేవి,ఉప కార్యదర్శిగా,ఎస్ ముంతాజ్,లను ఉపాధ్యక్షురాలుగా సమాఖ్య కోరం ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ సి సి మునెమ్మ,సిబ్బంది కదిరప్ప,మీటే నాయక్, జి.వేణుగోపాల్, కె.వేణుగోపాల్, హనుమంత్, ఎఫ్ పి ఓ సి సి సుగుణమ్మ,లీడర్లు సహరబి,సౌజన్య,జయమ్మ,గౌరమ్మ,మాజీ ఎం.ఎస్. లీడర్ వణజమ్మ,తదితరులు పాల్గొన్నారు.

### మదర్ థెరిస్సా జాతీయ సేవా రత్న

## అవార్డు అందుకున్న గరికపాటి



రాజుపాలెం, (శుభోదయం న్యూస్): పల్నాడు జిల్లా, రాజుపాలెం మండలం కొండమోడు గ్రామానికి చెందిన దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్, నేషనల్ యాంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా పల్నాడుజిల్లా శాఖ అధ్యక్షుడు గరికిపాటి శంకర్రావుకు మదర్ థెరిస్సా జాతీయ సేవా రత్న అవార్డును ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మార్షల్ డిఎస్పీ శ్రీ వి.గణేష్ బాబు ,అమ్మవాడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అల్లాడి శ్రీనివాసరావు,ఎస్.పి.ఆర్.విఠల్ కుమార్ ఏ.పి.హౌసింగ్ కార్పొరేషన్,ఎన్ సిఎల్ పి.ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.మార్క్ ,జి.ఎస్.టి. కమీషనర్ పి.శేషగిరి బాపట్ల, హ్యూమన్ రైట్స్ అండ్ ఆఫెన్స్ కంట్రోల్ కమిటీ నేషనల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి, ఏ.పి.హైకోర్ట్ న్యాయవాది బోయ మద్దులేటి చేతుల మీదుగా గుంటూరు బ్రాడీపేట సిపిఎం ఫంక్షన్ హాల్ నందు అందుకోవడం జరిగింది.అమ్మ వాడి చారిటబుల్ ట్రస్ట్ 6వ వార్షికోత్సవం సందర్భంగా గుంటూరు పట్టణంలో కుటుంబ పురస్కారాలు,విశిష్ట సేవా రత్న పురస్కారాలు, మధర్ తెరిస్సా ఉత్తమ సేవ రత్న అవార్డులను ఆయా రంగాలలో ఉత్తమ ప్రతిభ గల వారికి, సమాజంలో ఎన్నో సేవలు చేస్తూన్న, సేవా మూర్తులను ఎన్నిక చేసి, వారి సేవలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన స్వచ్ఛంద సంస్థల ఉత్తమ ప్రతినిధులను ఎన్నిక చేసి మదర్ థెరిస్సా జాతీయ సేవా రత్న అవార్డులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత గరికపాటి శంకర్రావుమాట్లాడుతూ మదర్ థెరిస్సా జాతీయ సేవా రత్న అవార్డును ప్రకటించి ఈరోజు నాకు అతిరథ మహారథుల సమక్షంలో వారి చేతుల మీదుగా అవార్డును అందించిన అమ్మ వాడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అల్లాడి శ్రీనివాసరావు, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ చైర్మన్ దామా మధుసూదన్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## పూలే జాతీయ అవార్డుకు ఎంపికైనా డాక్టర్ ఏకుల అనంతనాగ్



పిడుగురాళ్ల, (శుభోదయం న్యూస్): పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి గ్రామనికి చెందిన డాక్టర్ ఏకుల అనంతనాగ్ గత ఇరవై ఏళ్ళు గా సెన్మడ్స్ సంస్థ ద్వారా చేస్తున్న సేవలు గుర్తించి అక్టోబర్ 6న తిరుపతి లొ జరిగే బహుజన 8వ సౌత్ ఇండియా కాన్ఫరెన్సలొ డాక్టర్ ఏకుల అనంతనాగ్ కి మహాత్మా జ్యోతి రావు పూలే జాతీయ అవార్డును ప్రధానం చేయనున్నారు అని బహుజన సాహిత్య అకాడమి జాతీయ ప్రెసిడెంట్ ఎన్ రాధాకృష్ణ మరియు బహుజన సాహిత్య అకాడమి దక్షిణ భారతదేశం జనరల్ సెక్రటరీ జి విష్ణువర్ధన్ తెలిపారు.సెన్మడ్స్ సంస్థ వ్యవస్థాపకలు డాక్టర్ ఏకుల హుస్సేన్, వైస్ ప్రసిడెంట్ నక్క శంకర్, సెక్రటరీ వరికల్లు మేరి, ట్రజర్ బోరుగడ్డ అనురాధ, సభ్యులు గల్ల ఇంద్రజ, సూరగాని పద్మావతి, దామవరపు నాగయ్య మరియు గ్రామ పెద్దలు మిత్రులు శ్రేఅభిలాషులు డాక్టర్ ఏకుల అనంతనాగ్ కు అవార్డు పట్ల హర్షం వ్యక్తం చేసినారు.

## మన మతాన్ని గౌరవిద్దాం

### పరమత సహనం కలిగి వుందాం ధర్మో రక్షతి రక్షితః



రాజుపాలెం, (శుభోదయం న్యూస్): తిరుపతి లడ్డు మహాప్రసాదంలో గత వైకాపా ప్రభుత్వం జంతువుల కొవ్వుతో తయారుచేసిన నెయ్యిని వాడడం వల్ల తిరుమల ప్రతిష్టతను, హిందువుల మనోభావాలను భంగం కలిగించి నందుకు గాను శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రాయశ్చిత్తం కోరుతూ సనాతన ధర్మ పరిరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు సత్తెనపల్లి నియోజకవర్గంలోని దేవరంపాడు గ్రామంలోని నేతి వెంకన్న స్వామి ఆలయంనందు నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో దీపారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ జంతు కళేబరాల నుంచి తీసిన రసాయనాల ద్వారా తయారుచేసిన నెయ్యి సరఫరాను, వినియోగాన్ని వెంటనే నిర్మూలన చేసి నాణ్యమైన నెయ్యి ఇతర పదార్థాలను మాత్రమే వాడేలా కూటమి ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలతో ముందుకు సాగుతుందన్నారు. శ్రీవారి లడ్డు ప్రసాదం విషయంలో జరిగిన అపచారానికి నిరసనగా డిప్యూటీ సీఎం చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షలో తాము కూడా భాగస్వాములు కావడంలో భాగంగా సత్తెనపల్లి నియోజకవర్గంలో ప్రాయశ్చిత్త దీక్షలు చేపట్టామన్నారు.హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా హిందూ మతాన్ని గౌరవిద్దామని అలాగే ఇతర మతాలను ప్రేమిద్దామని బొర్రా పిలుపునిచ్చారు. ఎంతో పవిత్రమైన తిరుపతి లడ్డూలను కల్తీ చేయడమే కాకుండా ఆ లడ్డూలను అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ట కార్యక్రమానికి పంపించి లక్ష మంది భక్తులకు పంచడం దారుణమైన విషయమని మండిపడ్డారు. ఇటువంటి దారుణమైన పనులకు తెగబడిన గత వైసిపి ప్రభుత్వం చేసిన పాపానికి పరిహారంగానే తామంతా ఈ ప్రాయశ్చిత్త దీక్షలు చేపట్టామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు భక్తులు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

### ఈనెల 3వ నుండి 12వ తేదీ వరకు

## దేవి శరన్నవరాత్రి మహొత్సవాలు



భట్టిప్రోలు,(శుభోదయం న్యూస్):మండల కేంద్రమైన భట్టిప్రోలులో వేంచేసి యున్న శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం లో ఈనెల మూడవ తేదీ నుండి 12వ తేదీ వరకు దేవస్థానంలో 'దేవి శరన్నవరాత్రి' మహొత్సవాలు అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుగుతాయని దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన శక్తివంతమైన నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని దర్శించిన భక్తులకు సర్వ శుభములు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయని అన్నారు.నవరాత్రి ఉత్సవాల ప్రారంభం రోజు అయిన మూడవ తేదీ నుండి 12 వరకు ప్రతిరోజు అమ్మవారికి ప్రీతికరమైన"మంచి ముత్యము"తో అష్టోత్తర శతనామావళితో సామూహిక కుంకుమ పూజలు మరియు బతుకమ్మ పూజలు నిర్వహించబడతాయన్నారు.5వ తేదీ బాలబాలికలచే కోలాట ప్రదర్శన,6న శ్రీ వాసవి అమ్మవారి సంకీర్తనలు,కోలాటం, 7న కుమారి పూజలు, 8న ధనలక్ష్మి అమ్మవారికి ముత్యపు శంఖుతో 150 మంది మహిళలచే సామూహిక కుంకుమ పూజ,9న శ్రీసరస్వతి అమ్మవారికి సామూహిక పూజ, సాయంత్రం సువాసిని- నవదుర్గల పూజా కార్యక్రమం,10న అమ్మవారి ఉత్సవ మూర్తికి నవరస ఫల సహిత పంచామృతాలతో ప్రత్యేక అభిషేకం, 11న కూచిపూడి- జానపద నృత్య ప్రదర్శన,12న సెమీ పూజ నిర్వహించబడతాయని సాయిబాబా తెలిపారు.ఉత్సవాల సందర్భంగా పది రోజులపాటు మహిళా కమిటీ ఆధ్వర్యంలో లక్కీ డీప్ ప్రైజులు ఇవ్వబడతాయని తెలిపారు.దేవీ నవరాత్రి మహొత్సవాల సందర్భంగా ఆలయంలోని వాసవి మరియు పార్వతి అమ్మవార్లను నిత్యం ప్రత్యేక అలంకారాలతో భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులు దేవస్థానంలో జరిగే ఈ కార్యక్రమాలను వీక్షించాలని సాయిబాబా కోరారు. సమావేశంలో దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలుగా ఎంపికైన ఎదురుగట్ల సౌమ్య



లింగంపేట్, (శుభోదయం న్యూస్ ): మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన ఎదురుగట్ల బీమా గౌడ్, శ్యామల కుమార్తె ఎదురుగట్ల సౌమ్య సోమవారం విడుదలైన డీఎస్సీ 2024 రిజల్ట్ లో సెకండరి గ్రేడ్ టీచర్ పోస్టుకు గాను 78.83మార్కులతో కామారెడ్డి జిల్లాలో 51వ ర్యాంకు సాధించిన ఘనత సౌమ్యది. కష్టపడి చదివి తల్లిదండ్రుల పేరు నిలబెట్టిందని, పలువురు, ఐలపూర్ గ్రామస్తులు కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించినందుకు గాను ఆమెను గ్రామ ప్రజలు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ తెచ్చింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ తెచ్చింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.సోమవారం కొత్తపల్లిలోని ఓఫంక్షన్ హాల్ లో



మాదిగ,ఉపకులాల ఆత్మీయ సమ్మేళన సభలో పాల్గొని ఆయన మాట్లాడారు.కుల గణన పై తీర్మానం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.అందరికీ న్యాయం చేసేది ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.పాపన్నపేటలో ఓ వస్త్ర దుకాణం ప్రారంభించారు. ఇందులో భాగంగా నాయకులు ప్రభాకర్ రెడ్డి,గోవింద్ నాయక్,ఆకుల శ్రీనివాస్,ప్రశాంత్ రెడ్డి,గౌస్,త్యార్ల రమేష్ గుప్తా,యాదగిరి తదితరులు ఉన్నారు.

## హైదరాబాదులో జరిగిన మహాధర్నా

### ఐఎఫ్ టి యు జాతీయ అధ్యక్షులు వెంకటేశ్వరరావు



రామగుండం, సెప్టెంబర్30, (శుభోదయం న్యూస్): ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా నాలుగు లేబర్ కోడులు మూడు నేర చట్టాల రద్దు, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్, స్కీం కార్మికులకు



26 వేల కనీస వేతనం కై అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కై సోమవారం హైదరాబాద్ మహ ధర్నా కార్యక్రమానికి అధ్యక్ష వర్గంగా ఐ కృష్ణ, అనురాధ మాట్లాడుతున్న ఐ ఎఫ్ టీ యు జాతీయ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు బి ప్రదీప్, ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్, ఎం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు రాసోద్దీన్ లు పాల్గొన్న ఐ ఎఫ్ టి యు శ్రేణులు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజు ఠాగూర్





రామగుండం, సెప్టెంబర్30, (శుభోదయం న్యూస్) : రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి తండ్రి నలమాద పురుషోత్తమ్ రెడ్డి మృతి చెందగా వారికి నివాళులర్పించిన రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వారి సతీమణి మనాలి ఠాకూర్. నిన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి తండ్రి మరణించగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.

### ఆవును రాజ్య మాతగా

### మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగ్గ విషయం

### అధ్యక్షులు రామకోటి రామరాజు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): భారతీయ సాంప్రదాయంలో అవుకు ఉన్న సంస్కృతిక ప్రాధాన్యతను గుర్తించి అవును రాజ్య మాతగా ప్రకటిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆవు అమ్మ లాంటిది. సకల దేవతలు కొలువై ఉంటారన్నారు. వ్యవసాయంలో ఆవు పేడ వాడడం వల్ల ఆహారంలో పోషకాలు అందుతాయని, ఆవులకు ప్రాచీన కాలం నుంచి ఆధ్యాత్మిక, శాస్త్రీయ, సామాజిక, ఆర్థిక, అంశాల్లో ప్రాముఖ్యత ఉందని పేర్కొని, దేశి ఆవులు తగ్గిపోతుండడంపై మహారాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసి ఈ నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రతి రాష్ట్రం కూడ ఈ తోవలోనే నడవాలన్నారు. ప్రతి హిందువు ఇంట్లో ఓ గోమాత తప్పకుండ ఉండాలన్నారు.

## రేషన్ ఆర్డర్ కాపీ అందజేత



పాపన్నపేట, (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రం పాపన్నపేటలో రేషన్ డీలర్ మలిదొడ్డి దుర్గయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు.కాగా సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో వారి కుమారుడు మలిదొడ్డి కృష్ణ పేరు పై రేషన్ షాప్ ఆర్డర్ కాపీని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా ఆయనకి అందించారు.తహసీల్దార్ సతీష్ కుమార్,ఆర్ఐ శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,గోవింద్ నాయక్, ప్రశాంత్ రెడ్డి,ముశెట్టి కిష్టయ్య, ఆకుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఎల్లాపూర్ యువకుడికి మూడో ర్యాంక్



పాపన్నపేట, (శుభోదయం న్యూస్ ): రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించిన డీఎస్సీ మెదక్ జిల్లా ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన కటికం శివకుమార్ మూడో ర్యాంకు సాధించాడు.తండ్రి కటికం సుధాకర్ పాల వ్యాపారం చేస్తుంటాడు.ప్రభుత్వ బడుల్లో చదివి ఉద్యోగం సంపాదించడం పట్ల గ్రామస్తులు,మండల విద్యాభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.

# వడ్డెర మఠం అభివృద్దె మా లక్ష్యం

## తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేత



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో వడ్డెర మఠానికి చెందిన ఐదు ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిందని తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తరి గణేష్ సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని అందజేశారు. కొలనుపాక గ్రామంలో వడ్డెర కులానికి చెందిన వడ్డెర మఠం నక్క నారాయణ గుడి సర్వేనెంబర్ 86, 87లో 5 ఎకరాల భూమి మా వడ్డెర కులానికి చెందినది.పూర్వం రాజుల కాలం నుండి 10 వ శతాబ్దం మఠాలు దేవాలయాలకు అనుబంధంగా ఉండేవి మఠాలలో ఆచార్యులు విద్యార్థులకు విద్యాబోధన చేస్తుండేవారు మఠాలన్నీ విద్యా కేంద్రాలే కాకుండా సాంస్కృతిక కేంద్రాలుగా ఉండి ప్రజా సమస్యను పరిష్కరిస్తూ ఉండేవి మా వడ్డెర కులస్తులు నిత్యం నక్క నారాయణ గుడిని పూజించేవారు ప్రస్తుతం వడ్డెర మట్టం మరియు నక్క నారాయణ గుడి సంబంధించిన భూమి అన్యాక్రాంతమైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాం తెలంగాణ రాష్ట్రంలో మా వడ్డెర కులానికి చెందిన ఏకైక వడ్డెర మట్టం నక్క నారాయణ గుడి మా కులదైవం అయినటువంటి వడ్డెర కులానికి చెందిన వడ్డెర మఠం నక్క నారాయణ గుడి యొక్క భూమిని కాపాడి తిరిగి వడ్డెర మఠానికి ఇచ్చి భూమి వడ్డెర కులానికి చెందెల న్యాయం చేయాలని గుడి నిర్మాణ అభివృద్ధి చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వల్లెపు నరసింహులు,ఓర్సు నరసయ్య,వల్లభ పరశురాములు, ఒర్సు పెద్ద నరసయ్య,వల్లెపు బాబు,వల్లెపు ఎల్లయ్య, శివరాత్రి మల్లేష్, వల్లెపు బూరు మల్లయ్య, పల్లపు సాయిలు, ఓర్సు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే 161 సిబ్బందికి కాస్త కూడా మానవత్వం లేదా!!!

## శునకాలు చనిపోతే వాహన నికి కట్టి తీసుకెళ్తున్న వైనం




అందోల్ నియోజకవర్గం, (శుభోదయం న్యూస్):సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం అల్లాదుర్గం మండల పరిధిలోని గడి పెద్దాపూర్ నేషనల్ హైవే 161 హైవే పెట్రోలింగ్ సిబ్బంది వాహనదారులు వెహికల్ కు శునకాలను కట్టుకొని రోడ్డుపై పోతున్న పరిస్థితి ఏర్పడింది ఓ పత్రిక విలేఖరి వాహన దారుని ఆపి ఎందుకు ఇలా తీసుకెళ్తున్నారు రోడ్డుపైన అని ప్రశ్నించగా అక్కడ ఉన్నటువంటి నేషనల్ హైవే సిబ్బంది మీకెందుకండీ మాకు ఇలా సులువుగా అనిపించింది అందుకే ఇలా కట్టి తీసుకెళ్తున్నాం. మీరెవరు అడగడానికి అని ఎదురు ప్రశ్నించడం జరిగింది మీ ఇన్చార్జ్ నంబర్ ఇవ్వండి ఇలాగే తీసుకెళ్ళు మన్నారా అని అడుగుత అంటే మాకు ట్రైనింగ్ లో ఇలానే చెప్పారు ఇలానే తీసుకెళ్తా మీకెందుకండీ అని ఎదురు ప్రశ్నించారు దీనిపై నేషనల్ హైవే సిబ్బంది ఎలా స్పందిస్తారో వేచి చుడాల్సిందే

# బొల్లారం మున్సిపాలిటీలో జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం

## ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి



పటాన్చెరు : (శుభోదయం న్యూస్):పటాన్ చెరు నియోజకవర్గం మున్సిపల్ పరిధిలో మొహమ్మద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో "ది లెజెండ్ ఫిట్నెస్ యునిసెక్స్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం



జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులు వారిని శాలువా,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిమ్ నిర్వాహకులు మొహమ్మద్ జిలాని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతిరెడ్డి బాలసుబ్రమణ్యరెడ్డి, ప్రముఖ బాడీ బిల్డర్ ఇమ్రాన్ ఖాన్, మరియు యువకులు పాల్గొనడం జరిగింది.

# వరిపంట పరిశీలించిన శాస్త్రవేత్తలు



పాపన్నపేట, (శుభోదయం న్యూస్): మండల పరిధి లోని మల్లంపేట గ్రామంలో సోమవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.విజయకుమార్,సరిత క్షేత్రస్థాయిలో రైతుల వరిపంట పొలాలను పరిశీలించారు.చీడపిడలు,దోమపోటు,పాముపోడ తెగులు ఉన్నట్లు గుర్తించారు.వీటి నివారణకు డైనోటేఫ్యురా, వేపనూనె,టేబుకోనజోల్,మ్యాంకోజేట్,ట్రైసైక్లోజెల్ మందులు తగిన మోతాదులో వాడాలని రైతులకు సూచించారు.ఇందులో భాగంగా మండల వ్యవసాయ శాఖ అధికారి నాగమాధురి,విస్తరణ అధికారులు నాగరాజు,అసిఫ్ రైతులు ఉన్నారు.

# వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కు సురభి శ్రీధర్ కు గౌరవ డాక్టరేట్




గోదావరిఖని టౌన్:(శుభోదయం న్యూస్ ): వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో , చేస్తున్న సామాజిక సేవల గాను ఆది వారం సాయంత్రం, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్, పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో, ఏసియా అంతర్జాతీయ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో, ఏసియా వేదిక్ అంతర్జాతీయ కల్చరల్, రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ వారు గౌరవ డాక్టరేట్ ను ఏసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ స్ఫూర్తి అకాడమీ చైర్మన్ లయన్. డాక్టర్ ఆకుల రమేష్ తో పాటు ప్రముఖుల చేసిన మీదుగా హైదరాబాద్ కింగ్ కోటి తిలక్ రోడ్ బోగ్గుల కుంటలోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో తీసుకోవడం జరిగింది. 2వసారి గౌరవ డాక్టరేట్ రావడానికి వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలకు సహకరిస్తున్నందుకుగాను డాక్టరేట్ రావడం జరిగింది. వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

# రామగుండం మహిళా గురుకుల కళాశాల సమస్యల గురించి అదనపు కలెక్టర్ కు వినతి పత్రం



పేరెంట్స్ కమిటీ చైర్మన్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్

గోదావరిఖని టౌన్: సెప్టెంబర్30, (శుభోదయం న్యూస్ ): స్వయంగా రామగుండం సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల కళాశాలను సందర్శించి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని అదనపు కలెక్టర్‌కి విజ్ఞప్తిగోదావరిఖని, తెలంగాణ టైమ్స్:రామగుండం సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అరుణశ్రీకి పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్ సోమవారం వినతి అందజేశారు. రామగుండం నుంచి అంతర్గాంకు వెళ్లే రోడ్డు మధ్యలో ఎస్సీ మహిళా గురుకుల కళాశాల ఉందని, ఈ రోడ్డు మార్గం పూర్తిగా గుంతలతో ఉందని, రోడ్డు నిర్మాణ పనులు మంజూరు అయినప్పటికీ కూడా అనివార్య కారణాల వల్ల రోడ్డు వేయలేకపోతున్నారని, సమస్యపై పూర్తి స్థాయిలో దృష్టి సారించి రోడ్డు నిర్మానం పూర్తి అయ్యేలా చూడాలని కోరారు. హాస్టల్ నందు పూర్తి స్థాయిలో మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలలో బోరులు వేయించాలని కోరారు. గురుకుల కళాశాలలో కరెంట్ పోయిన సమయంలో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, చీకటి ఉంటున్నారని, కళాశాలలో జనరేటర్ ఏర్పాటు చేయాలని కోరారు. గురుకుల కళాశాల పక్కన బాయ్స్ ఐటిఐ కళాశాల ఉందని, బాలుర నుంచి విద్యార్థినీలకు మానసిక ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని, ప్రహారీ గోడ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గురుకుల కళాశాలలో తగిన పౌష్టికాహారం అందేలా చూడాలని కోరారు. మెస్ ఛార్జీలు తక్కువ ఉండటం వల్ల విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించి, మెనూ ఛార్జీలను పెంచాలని, గురుకుల కళాశాలలో హాస్టల్‌ను ప్రకృతి వనంగా మార్చే విధంగా మొక్కలు నాటించాలని, విద్యార్థులకు పూర్తి స్థాయిలో వైద్య సౌకర్యాలు అందించాలని, పిల్లలు మానసికంగా, శారీరకంగా ఎదిగేందుకు క్రీడామైదానం ఏర్పాటు చేయాలని, తగు సదుపాయాలు కల్పించాలని, అదేవిధంగా విద్యార్థుల సమస్యలను స్వయంగా తెలుసుకొని, విద్యార్థుల పట్ల, ఉపాధ్యాయుల బృందం పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల తప్పని సరిగా రామగుండం గురుకుల కళాశాలను సందర్శించి పూర్తి స్థాయిలో సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని రామగుండం గురుకుల పేరెంట్స్ కమిటీ తరుపున అదనపు కలెక్టర్ అరుణశ్రీకి చైర్మన్ కాంపల్లి సతీష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాదె క్రాంతి, ప్రధాన కార్యదర్శి దుర్గం మురళీధర్, కార్యదర్శి సంకె సతీష్, కోశాధికారి రాజేశ్వర్, జాయింట్ సెక్రటరీ స్వామి, అడ్వొజర్లు శేఖర్, కె.భాగ్యలక్ష్మి, కన్నం సంపత్, తిరుమల, మాధవి పల్లె శ్రీనివాస్, మంగ తదితరులున్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిన దద్దాల



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):వెలిగండ్ల మండలం నరసమాంబపురం ఎస్సీ కాలనీకి చెందిన చింతగుంట్ల లక్ష్మయ్య కుమారుడు మెరిన్ జోషఫ్ కోడలు రజిత లను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలియజేసిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలకల నారాయణ రెడ్డి,చిన వెంకటరెడ్డి, గోపిరెడ్డి వెంకటేశ్వర్లు,మార్తల సత్యనారాయణ, గోపిరెడ్డి శ్రీను, ఆదిరెడ్డి పెద్ద నరసయ్య, మరియదాసు, యేసు, మండల ఎస్సి నాయకులు తాతపూడి నాని, గంజి రవీంద్రారెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, వాకమళ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# నూతన ఎస్. ఐ.గా మక్బూల్ బాషా బాధ్యతలు స్వీకరణ



నల్లచెరువు, (శుభోదయం న్యూస్): మండలంలో శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని నూతన ఎస్. ఐ. సి. టి.మక్బూల్ బాషా హెచ్చరించారు.సోమవారం నల్లచెరువు మండలం నూతన ఎస్ ఐ గా మక్బుల్ బాషా బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో అమడుగురు మండలంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు నల్లచెరువు మండల ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టానని తెలిపారు.మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో క్రైం,ట్రాఫిక్,మిస్సింగ్, లా అండ్ ఆర్డర్ వంటి వాటిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన వంతు విధులు నిర్వహిస్తానన్నారు.తమ సిబ్బంది తో కలిసి మండలంలో శాంతిభద్రతలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకుంటామన్నారు.మండల ప్రజల కూడా పోలీస్ వారికి సహకరించి ప్రతి ఒక్కరూ వారి వారి పనులను సక్రమంగా చేసుకుంటూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని తెలిపారు.కాగా గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ కేఏం లింగన్న పుట్టపర్తి రూరల్ కు బదిలీపై వెళ్లారు.

# డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ప్రమాణ స్వీకార సభను జయప్రదం చేయండి!-

## మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పిలుపు



టంగుటూరు, (శుభోదయం న్యూస్): ఈ నెల 4వ తేదీ ఈ శుక్రవారం ఒంగోలు బైపాస్ రోడ్ లోని వైసీపీ నూతన కార్యాలయంలో ఉదయం 10 గంటలకు దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి వైఎస్ఆర్సిపి ప్రకాశం జిల్లా అధ్యక్షునిగా పదవి బాధ్యతలు చేపడుతున్నందున, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, పీఏసీ సభ్యులు, వైఎస్ఆర్సిపి కొండేపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండేపి నియోజకవర్గంలోని మండల, గ్రామస్థాయి వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన బాణసంచ స్వాధీనం. వ్యక్తి అరెస్ట్



తనకల్లు, (శుభోదయం న్యూస్): రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు తనకల్లు ఎస్ఐ గోపి మరియు వారి సిబ్బంది, తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ సమీపాన అక్రమంగా నిలువ ఉంచిన ఎటువంటి లైసెన్సు లేని బాణసంచా స్థావరంపై దాడి నిర్వహించి, ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి %=ం%. 2,28,590/- రూపాయల విలువగల బాణసంచా స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేయడమైనది.

# తెలంగాణ రైతులకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం




పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రైతులకు ఇచ్చిన హామీలను పక్కకు పెట్టి, రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా, తెలంగాణ బిజెపి ప్రజాప్రతినిధులంతా కలిసి సెప్టెంబర్ 30వ తేదీ నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు ఇందిరా పార్క్, ధర్నా చౌక్ వద్ద 24 గంటల రైతు హామీల సాధన దీక్ష చేపడుతున్న దీక్షకు మద్దతుగా సంగారెడ్డి జిల్లా నుండి బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి అంజి రెడ్డి ఆదోని రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి మాణిక్ రావు మరియు జిల్లా నాయకులు అసెంబ్లీ కన్వీనర్లు వివిధ మండల అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు భూత్ అధ్యక్షులు తదితరులు రైతు దీక్షలో పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్షకు సంఘీభావం తెలిపిన జనసేన టిడిపి శ్రేణులు





ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత దీక్షకు సంఘీభావంగా నాలుగు రోజులపాటు జరిగే ఈ దీక్షకు మొదటి రోజున దీపారాధన కార్యక్రమాన్ని పామూరు మండలం అధ్యక్షులు దర్శి ఏడుకొండలు ఆధ్వర్యంలో ఎన్ డి ఏ కూటమి నాయకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పామూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు దర్శి ఏడుకొండలు, పీసీపల్లి మండల అధ్యక్షులు బండారు రాజు,ప్రకాశం జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ రామిశెట్టి సునీల్ ,సీనియర్ నాయకులు మేడిది వెంకటేశ్వర్లు (ఇంజనీర్),పగడాల మల్లికార్జున,టిడిపి సీనియర్ నాయకులు దేవరపు మాల్యాద్రి, బండ్ల నారాయణ,నర్సింగ్ సాంబయ్య ,కటకం శివ ,మితికల నారాయణ ,బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీను ఎన్డీఏ కూటమి సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ధరణి సమస్యలు పరిష్కరిస్తాం.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..



రైతుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్ల షామీర్ పేటలోని నల్సార్ యూనివర్శిటీలో తహశీల్దార్లతో సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వం రూపొందించిన ధరణితో అన్నదాతలు చాలా ఇబ్బందులు పడ్డారని మంత్రి గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతు సమస్యలను పరిష్కరిస్తున్నామని వివరించారు. తమ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి బాధలు లేకుండా చూసుకుంటామని పేర్కొన్నారు. తహశీల్దార్లకు గ్రామీణ ప్రజలకు ఎలా సర్వీస్ చేయాలో తెలుసని.. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తహశీల్దార్ ఆఫీస్ లో ఎలాంటి వసతులు లేకుండా ఉండేవని గుర్తు చేశారు. తహశీల్దార్లకు సంబంధించి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు. అధికారులు ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. పేదవారిని ఇబ్బంది పెట్టకుండా.. వారికి కావల్సిన పని చేస్తే అధికారులతో పాటు ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని వివరించారు. అయితే కొంత మంది అధికారుల వల్ల వ్యవస్థకే బ్యాడ్ నేమ్ వస్తుందన్నారు. జిల్లా పాలనాధికారి అనుమతి లేకుండా తహశీల్దార్ పై కేసు పెట్టకుండా ఆదేశిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న తహశీల్దార్లలో 90 శాతం మంది రైతు కుటుంబం నుంచే వచ్చారని.. వారికి అన్నదాతల బాకే లుసధ తెదుని.. అంవారు ఎలాంటి లాభాపేక్ష లేకుండా రైతులకు పని చేయాలని సూచించారు. కాగా అక్టోబర్ లో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి ఇదివరకే ప్రకటించారు. త్వరలో దరఖాస్తులు స్వీకరించి కొత్త రేషన్ కార్డులు జారీ చేసే అవకాశం ఉంది. కాగా రాష్ట్రంలో చాలా మంది కొంత రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొత్తలో ప్రజా పాలనలో దరఖాస్తులు తీసుకున్నారు. అయితే ఇప్పుడు ఆ దరఖాస్తులు ఎక్కడున్నాయి. వాటిని ప్రాసెస్ చేశారా అనేది తెలియలేదు. మరోవైపు రైతు రుణ మాఫీ కూడా అందరికి కాలేదు. దీంతో రైతులు కూడా రుణ మాఫీ పూర్తి చేయాలని కోరుతున్నారు.

## ఎయిర్‌పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్ మార్పు ఇలా : రూ. 32వేల కోట్లతో రెండో దశ పనులు



హైదరాబాద్ : మెట్రో రైలు రెండో దశ డీపీఆర్‌లు సిద్ధం చేయడంతోపాటు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్ మారుస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరాంఘర్-బెంగళూరు హైవే, కొత్త హైకోర్టు మీదుగా విమానాశ్రయానికి మెట్రో లైన్‌ను ఖరారు చేసింది. కారిడార్-4లో నాగోల్-శంషాబాద్ విమానాశ్రయం వరకు 36.6 కి.మీ మార్గానికి ఆమోదం తెలిపింది. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో నిర్ణయించిన ప్రకారం ఎయిర్ పోర్ట్ మెట్రో అలైన్మెంట్ ను ఆరాంఘర్, 44వ నెంబర్ జాతీయ హదారి(బెంగళూరు హైవే)లోని కొత్త హైకోర్టు ప్రాంతం మీదుగా శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకునేలా ఖరారు చేస్తున్నట్లు హైదరాబాద్ మెంట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఎయిర్ పోర్టు కారిడార్‌లో 1.6 కిలోమీటర్ల మేర మెట్రో రైలు భూగర్భ మార్గంలో వెళ్లనుంది. ఇది ఇలావుంటే, రూ. 8 వేల కోట్ల అంచనా వ్యయంతో ఫ్యూచర్ సిటీకి మెట్రో సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. మరోవైపు, మెట్రో రైలు రెండో దశ డీపీఆర్ కు తుదిమెరుగులు దిద్దుతున్నారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వ అనుమతుల కోసం పంపనున్నారు. మొత్తంగా 116.2 కి.మీలో రెండో దశ పనులు చేపట్టనున్నారు. రూ. 32,237 కోట్ల అంచనా వ్యయంతో మెట్రో రైలు రెండో దశ పనులు జరగనున్నాయి. ఈ దశలో కొత్తగా ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలును అందుబాటులోకి తీసురానున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. కాగా, మెట్రో రైలు రెండో దశ డీపీఆర్ల తయారీ పురోగతిని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవలే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ సీనియర్ అధికారులతో సమీక్షించారు. ఈ క్రమంలో హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మెట్రో రెండో దశ కారిడార్‌ల అలైన్‌మెంట్, స్టేషన్?లు మొదలైన వాటిపై ముఖ్యమంత్రి రేవంత్ ?రెడ్డికి సవివరమైన ప్రెజెంటేషన్ ఇచ్చారు. అన్ని కారిడార్?లకు సంబంధించిన డీపీఆర్‌లకు తుది మెరుగులు దిద్దుతున్నామని, ట్రాఫిక్ అంచనాల విషయంలో హెచ్ఎండీఏ హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియాకు సిద్ధం చేస్తున్న కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ (సీఎంపీ) ట్రాఫిక్ అధ్యయన నివేదిక కోసం హెచ్ఏఎంఎల్ ఎదురుచూస్తోందని ఎన్వీఎస్ రెడ్డి సీఎం రేవంత్ ?రెడ్డికి తెలిపారు.

## కొత్త మద్యం దుకాణాల ఫీజులు, మార్గదర్శకాలు ఖరారు..!!



ఏపీ ప్రభుత్వం నూతన మద్యం పాలసీ ప్రకటనకు సిద్ధమైంది. అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేయనుంది. పాత దుకాణాల్లో ఉన్న మద్యం నిల్వలను ప్రస్తుతం విక్రయిస్తున్నారు. గతంలో నిలిచిపోయిన బ్రాండెడ్ మద్యాన్ని తిరిగి అందుబాటులోకి తెస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేటు రిటైల్ విధానంలోనే అమ్మకాలు సాగనున్నాయి. ఇందు కోసం లైసెన్సు ఫీజులను ప్రభుత్వం ఖరారు చేసింది.

కొత్త నిర్ణయాలు :- నూతన మద్యం పాలసీలో భాగంగా ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుంది. మద్యం ఆదాయ సామర్థ్యాన్ని పెంపొందించే ప్రయత్నంలో భాగంగా మద్యం అమ్మకాల కోసం ప్రైవేట్ రిటైల్ విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నూతన విదానం రెండేళ్ల కాలపరిమితిని కలిగి ఉంటుంది, దీంతో రిటైలర్ల ఎక్కువ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే అవకాశం ఉంటుంది. రాష్ట్రంలోని 3,736 దుకాణాల్లో గీత కులాలకు 10% అంటే 340 దుకాణాల కేటాయింపు. తక్కువ ధరకే నాణ్యమైన పలు రకాల మద్యాలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం అధికారులకు స్పష్టం చేసింది.

బ్రాండెడ్ మద్యం అమ్మకాలు :- ఇదే సమయంలో చీప్ లిక్కర్ క్వార్టర్ సీసా ధరలు తెలంగాణలో రూ.140, కర్ణాటకలో రూ.80, తమిళనాడులో రూ.90, ఒడిశాలో రూ.90గా ఉన్నందున వాటి సగటును పరిగణనలోకి తీసుకుని ఏపీలో క్వార్టర్ రూ.99గా ఉండాలని నిర్ణయించింది. గత ప్రభుత్వంలో కొత్తగా పుట్టుకొచ్చిన బ్రాండ్లను తొలగించి, వాటి స్థానంలో గతంలో ఉన్న పాపులర్ బ్రాండ్లను ప్రవేశపెట్టనుంది. సాధారణ లిక్కర్ షాపులతో పాటు కేవలం ప్రీమియం రకం మద్యం బ్రాండ్లు దొరికే ఎలైట్ షాపులకూ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. రాష్ట్రవ్యాప్తంగా 12 ఎలైట్ షాపుల ప్రారంభానికి అనుమతివ్వనుంది.

లైసెన్సు ఫీజులు : - మద్యం దుకాణాలకు సంబంధించి ప్రైవేటు వ్యక్తులకు లైసెన్సులు ఇవ్వనున్నారు. ఇప్పటివరకు ఉన్న దుకాణాలను రద్దుచేస్తూ ఆర్డినెన్స్ జారీ చేశారు. నోటిఫికేషన్ విడుదల అనంతరం దరఖాస్తులను ఆహ్వానిం చనున్నారు. దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలు ఉంటుంది. ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చే అవకాశం లేదు. అదేవిధంగా ఒకరు ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తు చేసుకోవచ్చు. జనాభా ప్రాతిపదికన వైన్‌షాపులను నాలుగు కేటగిరీలుగా విభజించారు. పదివేలు జనాభా ఉన్న చోట రూ.50 లక్షలు, 10 వేల నుంచి 50 వేలు ఉన్న చోట రూ.55లక్షలు, 50 వేల నుంచి 5 లక్షలు జనాభా వరకు రూ.65 లక్షలు, 5 లక్షలకుపైన ఉన్నచోట రూ.85 లక్షలు లైసెన్స్ ఫీజుగా నిర్ణ యించారు.

## బంగాళాఖాతం నుంచి ఏపీకి మరో మేఘసందేశం



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో వర్షాలు పడుతున్నాయి. మెరుపులు, ఉరుములతో వర్షాలు పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది పశువుల కాపర్లు, రైతులు, రైతు కూలీలు జాగ్రత్తగా ఉండాలని, చెట్లకిందకు వెళ్లొద్దని అధికారులు సూచించారు. సముద్రతీరం వెంబడి ఈదురు గాలులు వీస్తాయని, తీరం వెంబడి ప్రజలు అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈరోజు శ్రీ సత్యసాయి, అనంతపురం, నంద్యాల, కర్నూలు, ప్రకాశం, పల్నాడు, ఏలూరు, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేస్తోంది.

పొలాల్లో తీవ్రమైన సుడిగాలి :- వీటితోపాటు చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్, నెల్లూరు, బాపట్ల, గుంటూరు, తిరుపతి, ఎన్టీఆర్, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కాకినానడ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో కూడా తేలికపాటి వర్షాలు కురవనున్నాయి. అల్లూరి జిల్లాల్లోని డుంబ్రిగూడ మండలం దేముడువలస దగ్గర పొలాల్లో సుడిగాలి రావడంతో స్థానికులు భయాందోళనలకు లోనయ్యారు. కొంతసేపటికి తగ్గిపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. సముద్రంపై వేటకు వెళ్లే మత్స్యకారులతోపాటు తీర ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వాతావరణ శాఖ నుంచి అతి భారీ వర్షాల సూచన లేకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు.

తీవ్రంగా నష్టపోయిన ఏపీ :- ఇటీవల కురిసిన వర్షాలకు వదరలు పోటెత్తి ఏపీ తీవ్రంగా నష్టపోయిన సంగతి తెలిసిందే. బుడమేరు పొంగడంతో విజయవాడ నగరం సగం మునిగిపోయింది. వీటివల్ల పదుల సంఖ్యలో ప్రజలు కూడా మృతిచెందారు. తీవ్రమైన ఆస్తినష్టం, పంట నష్టం సంభవించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు దగ్గరుండి సహాయక కార్యక్రమాలకు పర్యవేక్షించారు. బాధితులకు వరద నష్ట పరిహారం కింద రూ.25వేలు పంపిణీ చేశారు. వివిధ రంగాల్లోని ప్రముఖుల నుంచి సామాన్యుల వరకు ముఖ్యమంత్రి సహాయనిధికి ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు దాదాపు రూ.400 కోట్ల విరాళాలను అందజేశారు.

# రూ. లక్షా 50 వేల కోట్లతో పెద్ద స్కెచ్ : రేవంత్ సర్కారుపై ఈటల రాజేందర్ సంచలనం



తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్. రూ. లక్షా 50 వేల కోట్లతో మూసీ ప్రక్షాళన చేస్తామని.. పెద్ద స్కెచ్ వేసుకుని రంగంలోకి దిగారని ఆరోపించారు. మిషన్ భగీరథ, కాళేశ్వరం లాంటివి అయిపోయాక ఇక డబ్బులు ఎక్కడ ఉన్నాయని ఆలోచన చేసి.. మూసీ ప్రక్షాళనను తెరమీదకు తీసుకొచ్చారన్నారు. లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసీ ప్రక్షాళన చేస్తామని అంటున్నారు.. పెద్ద స్కెచ్ వేసుకుని రంగంలోకి దిగారని రేవంత్ రెడ్డి సర్కారుపై ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో చెరువులు మురికి నిలయాలుగా ఉన్నాయని.. వాటి పక్కకు ఉండటం ఒక శాపమైనా.. దిక్కులేక ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే పదవి చక్కగా చేయలేదు.. ఎంపీగా గెలిపిస్తే మల్కాజిగిరిని పట్టించుకోలేదని మండిపడ్డారు ఈటల రాజేందర్. ఒక మంత్రిగా చేసిన అనుభవం కూడా లేదని.. చెరువులంటే అవగాహన లేదని అన్నారు. ఫార్మాసిటీ కోసం 13 వేల ఎకరాల భూములు సేకరించారు. రింగ్ రోడ్డు కోసం ప్రాజెక్టుల కోసం భూమిని సేకరిస్తున్నారు. అలాగే చెరువులను కాపాడేందుకు కూడా పట్టా భూములను సేకరించి, వారికి ప్రత్యామ్నాయం చూపించాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. అవేమీ లేకుండా కట్టుకున్న ఇళ్లను కూలగొడతా అంటే న్యాయం అవుతుందా? అని ఈటల ప్రశ్నించారు. బిల్డర్లకు వకాల్తా పుచ్చుకుని మాట్లాడుతున్న అని కొంతమంది అంటున్నారని మండిపడ్డారు. తన 25 ఏళ్ల రాజకీయ జీవితం కొట్లాటనే అని.. అది కూడా పేదల కోసమేనని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి.. చివరకు కేసీఆర్‌తో కూడా కొట్లాడనని ఈటల తెలిపారు. పేదల కోసం ముఖ్యమంత్రులతో కొట్లాడిన కమిట్‌మెంట్ తనదని చెప్పారు. రేవంత్ రెడ్డిని గెలిపించింది ప్రజలకు బాగు చేస్తారని కానీ.. ఏడిపిస్తారని కాదన్నారు ఈటల రాజేందర్. ప్రజల కన్నీళ్లు చూసి నవ్వుతున్న రేవంత్ రెడ్డి ఒక సైకో.. శాడిస్ట్ మెంటాలిటీ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను తిరగని చెరువు లేదు.. పలకరించని బాధితుడు లేడన్నారు. ఇంకా పిచ్చి పని ఈ ముఖ్యమంత్రి చేస్తాడని అనుకోవడం లేదన్నారు. జ్ఞానోదయమై సమీక్ష చేసి దీనికో పరిష్కారం చెప్పే ప్రయత్నం చేయాలే తప్ప మీ తాత జాగీర్ లాగా వేధిస్తే చూస్తూ ఊరు కోబోమని ఈటల రాజేందర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 'నిన్ను (రేవంత్ రెడ్డి) ముఖ్యమంత్రి ఎందుకు చేసామా అని నీకు మద్దతు ఇచ్చిన వారందరూ బాధపడుతున్నారు. పట్టా భూముల్లో ఎవరైనా చెయ్యి పెడితే ఖబర్దార్ అని హెచ్చరిస్తున్నాను. పర్మిషన్లు ఇచ్చిన నాటి ముఖ్యమంత్రిగా తప్పు చేశారని ముక్కు నేలకు రాశాక ఇల్లు కూలగొట్టు. అనేకమంది సీఎంలను చూశాము నిన్ను కూడా చూస్తున్నాము. మంచి పనులు చేస్తే గుండెలో పెట్టుకుంటారు. ఇలాంటి పిచ్చి పనులు చేస్తే బండకేసి కొడతారు' అని ఈటల రాజేందర్ హెచ్చరించారు. ఎంపీ ఎన్నికల్లో తాను వచ్చే సమయం లేక రాకపోయినా.. తనకు సంపూర్ణ మద్దతిచ్చి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈటల రాజేందర్. మల్కాజిగిరి ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా అని అన్నారు. టెక్నికల్ గా గెలిచింది ఈటల రాజేందర్ కావచ్చు.. కానీ, గెలిచింది మల్కాజిగిరి ప్రజలేనని అన్నారు. పీర్జాదిగూడలో మంచినీటి సమస్యలు డ్రైనేజీ సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. పీర్జాదిగూడలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

## ఎమ్మెల్యే కొలికపూడిపై చంద్రబాబు కీలక నిర్ణయం..!!



టిడిపి ఎమ్మెల్యే పై సొంత పార్టీ నేతలే రగిలిపోతున్నారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడిపై ముఖ్యమంత్రి చంద్రబాబు కు వరుస ఫిర్యాదులు అందుతున్నాయి. మాకు ఎమ్మెల్యే వద్దు అంటూ పార్టీ క్యాడర్ రోడ్ ఎక్కుతుంది. వరుస ట్వీట్లతో కొలికపూడి మరింత వేడి రాజేస్తున్నారు. దీంతో, కీలక నిర్ణయం దిశగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. పార్టీకి సమస్యగా అనూహ్యంగా ఎమ్మెల్యే సీటు దక్కించుకున్న కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎమ్మెల్యేగా గెలిచిన సమయం నుంచి అన్నింట దూకుడుగా వ్యవహరిస్తున్న కొలికపూడి వ్యవహార శైలి ఇప్పుడు పార్టీకి సమస్యగా మారింది. నియోజకవర్గంలో మట్టి, ఇసుక అమ్ముకుంటున్నారంటూ మీడియాలో కథనాలు వచ్చాయి. వార్తలు రాసిన రిపోర్టర్ ను కొలికపూడి బెదిరింపులకు దిగటం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ విషయం పైన తాజాగా జర్నలిస్టు సంఘాల సైతం ముఖ్యమంత్రిని కలిసి ఫిర్యాదు చేశారు. కొలకపొడి పై చర్యలు తీసుకోవాలని కోరారు.

అధినాయకత్వం సీరియస్

ఇక నియోజకవర్గంలోని చిట్యాల గ్రామపంచాయతీ సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు పై ఎమ్మెల్యే కొలికపుడి చేసిన వ్యాఖ్యలకు మనస్థాపానికి గురైన సర్పంచ్ సతీమణి కవిత ఆత్మహత్యాయత్నం చేసింది. దీంతో నియోజకవర్గంలో ఎమ్మెల్యే తీరు పైన పెద్ద ఎత్తున వ్యతిరేకత మొదలైంది. సర్పంచ్ కు చిట్యాలలో పేకాట క్లబ్ కు తానే అనుమతి ఇచ్చానని తనకు డబ్బులు ఇవ్వకుండా ఎలా నిర్వహిస్తారు అంటూ ఎమ్మెల్యే అడ్డం తిరిగినట్లుగా ఫిర్యాదులు ఉన్నాయి. అదేవిధంగా కొలికపూడి వరుసగా చేస్తున్న ట్వీట్లను కూడా పార్టీ అధినాయకత్వం సీరియస్ గా పరిగణిస్తోంది. తుఫాను ముందు ప్రశాంతత ఉందంటూ పార్టీని బ్లాక్మెయిల్ చేసే విధంగానే పోస్టింగ్స్ ఉన్నాయని పార్టీ నేతలు సీరియస్ అవుతున్నారు.

మరొకరికి బాధ్యతలు

సొంత పార్టీ నుంచి వ్యతిరేకత వస్తున్న క్రమంలో చంద్రబాబు తిరువూరు ఎమ్మెల్యేను పక్కనపెట్టి మరొకరికి బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించినట్టు తెలుస్తుంది. తిరువూరు బాధ్యతలను మైలవరం ఎమ్మెల్యే వసంతకు అప్పగించారని పార్టీ నేతల సమాచారం. దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యే ఉన్న మరో ఎమ్మెల్యేకు నియోజకవర్గ బాధ్యతలు ఇవ్వడం ద్వారా కొలికపూడిని తప్పించాలని చంద్రబాబు నిర్ణయించినట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. అదేవిధంగా ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ఇప్పటివరకు కొలికపూడి వ్యవహార శైలి పైన చంద్రబాబు నివేదిక కోరినట్లు సమాచారం. ఇప్పుడు కొలికపూడి ఏ విధంగా స్పందిస్తారు.. ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయి అనేది ఆసక్తికరంగా మారుతోంది. ఇదిలా ఉంటే, తిరువూరు నియోజకవర్గ ఇంఛార్జీగా మైలవరం ఎమ్మెల్యే వసంతకు బాధ్యతలు అప్పజెప్పారంటూ వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న వార్తలో నిజం లేదని వసంత కృష్ణప్రసాద్ తేల్చేశారు. అలాంటి వార్తలను ఎవరూ నమ్మొద్దని ఆయన స్పష్టం చేశారు.

## డిప్యూటీ సీఎం ఉదయనిధి ఆస్తులు తెలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే..!!

ఢిల్లీ : :తమిళనాడు రాజకీయాల్లో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి. మూడో తరం లీడర్లు ఇటు పార్టీకి అటు ప్రభుత్వంలో కొత్త ఊపిరి పోస్తున్నారు. సీఎన్ అన్నాదురై ప్రారంభించిన పార్టీ ఆయన తదనంతరం కరుణానిధి పార్టీని విజయవంతంగా నడపారు. కరుణానిధి కాలం చేశాక పార్టీని ప్రస్తుత ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పగ్గాలు చేపట్టారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న సూక్తిని స్టాలిన్ ఫాలో అవుతున్నట్లున్నారు. ప్రస్తుతం ఆయన కేబినెట్‌లో మంత్రిగా ఉన్న కుమారుడు ఉదయనిధి స్టాలిన్‌ను డిప్యూటీ సీఎంగా ప్రమోషన్ ఇచ్చారు. ఇక స్టాలిన్ హీరో నుంచి డిప్యూటీ సీఎంగా ఎదిగారు. ఈ నేపథ్యంలో ఉదయనిధి స్టాలిన్ ఆస్తులు ఎంత అనేది చాలా మంది ఇంటర్నెట్‌లో సెర్చ్ చేస్తున్నారు. డీఎంకే మాజీ నేత, మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి మనవడు, ప్రస్తుత ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కుమారుడు, క్రీడలు, యువజన సంక్షేమాభివృద్ధి శాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్. ఇప్పుడు డిప్యూటీ సీఎం అయ్యారు. 1977 నవంబర్ 27న చెన్నైలో జన్మించారు. డాన్ పాస్కో స్కూల్‌లో తన చదువును పూర్తి చేసిన ఉదయనిధి స్టాలిన్, 1997లో చెన్నైలోని లయోలా కాలేజీలో తన బీఎస్సీ విజువల్ కమ్యూనికేషన్ కోర్సును పూర్తి చేశాడు. ఆ తర్వాత 2002లో కృతికను వివాహమాడారు. 2008లో ఉదయనిధి స్టాలిన్ రెడ్ జెయింట్ పేరుతో ఓ చిత్ర నిర్మాణ సంస్థను ప్రారంభించి ఈ బ్యానర్‌లో పలు చిత్రాలను నిర్మించారు. 2012లో ఒరు కల్ ఒరు కన్నాడీ సినిమాతో కోలీవుడ్‌లో అరంగేట్రం చేశారు. ఈచిత్రానికి బెస్ట్ మేల్ డెబ్యూ కేటగిరీలో ఫిల్మ్ ఫేర్ అవార్డును గెలుపొందారు. ఇక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన నటించిన చివరి చిత్రం మామన్నన్. ఇది 2023 సంవత్సరంలో విడుదలై మంచి హిట్ టాక్ సంపాదించింది.





ఉదయనిధి రాజకీయ ప్రయాణం:

2019 జూలైలో డీఎంకే యువజన విభాగం కార్యదర్శిగా ఉదయనిధి స్టాలిన్ నియమితులయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికల కోసం డీఎంకే తరపున ప్రచారం చేశారు. 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నై చేపాక్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 14 డిసెంబర్ 2022న తమిళనాడులో క్రీడలు మరియు యువజన సంక్షేమ అభివృద్ధి శాఖ మంత్రిగా ఎన్నికయ్యారు. ఇక సెప్టెంబర్ 29వ తేదీన డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు.

ఉదయనిధి ఆస్తులు:

46 ఏళ్ల ఉదయనిధి స్టాలిన్ ఆస్తులు రూ.33 కోట్లుగా ఉన్నాయి. ఇక వివిధ బ్యాంకుల్లో డిపాజిట్ల రూపంలో రూ.1.22 కోట్లు ఉండగా, రూ.7.72 కోట్లు విలువైన బాండ్లు స్టాక్‌లు ఆయన పేరుమీదున్నాయి. రూ.16లక్షల విలువైన బీమా పాలసీలు ఉండగా..రూ.11 కోట్లు వివిధ బ్యాంకులకు ఇతర ఆర్థిక సంస్థల నుంచి రుణంగా పొందారు. అతని వద్ద 1600 గ్రాముల బంగారం ఉండగా... దీని ధర సుమారు రూ.55 లక్షలుగా ఉంటుంది. వీటి మొత్తం విలువ రూ.22.53 కోట్లు.

ఉదయనిధికి విలాసవంతమైన కార్లు

ఉదయనిధి పేరుపై విలాసవంతమైన కార్లు వ్యవసాయ భూమి కూడా ఉంది. వ్యవసాయ భూమి విలువ రూ.4.73 కోట్లు ఉండగా, ఖాళీ స్థలం విలువ రూ.88 లక్షలుగా ఉంది. ఆయన పేరుపై రూ.92.6 లక్షలు విలువ చేసే నివాస భవనం ఉంది. అతరి దగ్గరున్న రేంజ్ రోవర్ కారు విలువ రూ. 1.77 కోట్లు. ఇదిలా ఉండగా, 2013లో ఉదయనిధి స్టాలిన్ అక్రమంగా హమ్మర్ కారును దిగుమతి చేసుకుని కస్టమ్స్ సుంకాన్ని ఎగవేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అప్పటి హైదరాబాద్ వ్యాపారి దిగుమతి చేసుకుని ప్రభావవంతమైన వ్యక్తులకు విక్రయించినట్లు చెప్పబడుతున్న అనేక లగ్జరీ వాహనాల్లో ఈ కారు ఒకటి. ఉదయనిధి పై ఇప్పటి వరకు 22 క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయి. మొత్తానికి ఉదయనిధి స్టాలిన్ తమిళనాడు ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో అక్కడ డీఎంకే నేతల్లో జోష్ కనిపిస్తోంది. పార్టీ పగ్గాలు కూడా ఈ యువనాయకుడు త్వరలోనే చేపట్టే అవకాశాలున్నాయంటూ డీఎంకేలో చర్చ జరుగుతోంది. డిప్యూటీ సీఎంగా ఉదయనిధి స్టాలిన్ తన తాత కరుణానిధిని, తండ్రి స్టాలిన్‌ను మైమరిపించే పాలనను అందిస్తారని డీఎంకే పార్టీ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులో ఈ యువనేత అభివృద్ధిని ఉరకలు పెట్టిస్తారని వారు జోస్యం చెబుతున్నారు.

## భాగ్యనగర వాసులకు గుడ్‌న్యూస్..
## కెబిఆర్ పార్క్ చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్!




హైదరాబాద్ : హైదరాబాద్ కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు కీలక నిర్ణయం తీసుకుంది రేవంత్ సర్కార్. కేబీఆర్ పార్క్ చుట్టూ ఆరు జంక్షన్ల అభివృద్ధికి ఆమోదం తెలిపింది. రెండు విడతల్లో 826 కోట్ల రూపాయలతో 6 జంక్షన్ల అభివృద్ధికి ప్లాన్ సిద్ధం చేసింది. హైదరాబాద్ నడిబొడ్డులోని జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఉన్న కేబీఆర్ పార్క్ చుట్టూ నిత్యం రద్దీ ఉంటుంది. ప్రత్యేకించి సాఫ్ట్‌వేర్ కంపెనీలు పెద్ద సంఖ్యలో ఉన్న మాదాపూర్, హైటెక్ సిటీ, కొండాపూర్, గచ్చిబౌలి వంటి ప్రాంతాలకు నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. దీంతో ట్రాఫిక్ ఓరేంజ్‌లో ఉంటుంది. ఇక ఆ ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు ఆరు జంక్షన్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టుంది రేవంత్ ప్రభుత్వం. ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని కేబీఆర్ పార్క్ చుట్టూ.. ఆరు జంక్షన్ల అభివృద్ధికి 826 కోట్ల రూపాయలతో ప్లాన్ సిద్ధం చేసింది ప్రభుత్వం. ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా.. ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌కు ఆమోదం తెలిపింది. రెండు విడతల్లో పనులు పూర్తయ్యేలా కార్యచరణ సిద్ధం చేస్తోంది. అంతేకాదు ఆధునాతన టెక్నాలజీతో ఆరు జంక్షన్ల నిర్మాణానికి పూనుకుంది. రోడ్ నంబర్ 45 నుంచి కేబీఆర్ పార్క్, యూసఫ్‌గూడ వైపు %% ఆకారంలో అండర్‌పాస్ నిర్మించనున్నారు. అలాగే కేబీఆర్ పార్క్ ఎంట్రన్స్ జంక్షన్ నుంచి రోడ్ నంబర్ 36 వైపు నాలుగు లేన్ల ఫ్లైవోవర్ రానుంది. ఇటు యూసఫ్‌గూడ నుంచి రోడ్ నంబర్ 45 వైపు రెండు లేన్ల ఫ్లైవోవర్ ఏర్పాటుకానుంది. అలాగే జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి క్యాన్సర్ హాస్పిటల్ వైపు మరో రెండు లేన్ల అండర్‌పాస్ నిర్మించనున్నారు. ఇటు కేబీఆర్ ఎంట్రన్స్ జంక్షన్ నుంచి పంజాగుట్ట దిశగా మూడు లేన్ల అండర్‌పాస్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అటు ఫిల్మ్‌నగర్ జంక్షన్ నుంచి జూబ్లీ చెక్‌పోస్టు దిశగా రెండు లేన్ల అండర్‌పాస్ రానుంది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి రోడ్ నంబర్ 45 దిశగా రెండు లేన్ల ఫ్లైవోవర్ ఏర్పాటు కానుంది. జీహెచ్ఎంసీ ప్రతిపాదనలకు ఓకే చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే నిధులు విడుదల చేయనుంది. ఆ వెంటనే పనులు ప్రారంభంకానున్నాయి.

## రామభక్తులకు తీపికబురు..
## హైదరాబాద్ నుంచి 2 గంటల్లోనే అయోధ్యకు



హైదరాబాద్ నుంచి అయోధ్యకు వెళ్లే భక్తులకు విమానయాన శాఖ తీపికబురు నందించింది. ఇకపై హైదరాబాద్ నుంచి అయోధ్య వెళ్లాలంటే 30 గంటలు ఇబ్బంది పడుతూ ప్రయాణం చేయాల్సిన అవసరం లేదు.. కేవలం రెండున్నర గంటల్లోనే అయోధ్య రాములోని సన్నిధికి చేరుసుకునే అవకాశాన్ని విమానయాన శాఖ కల్పిస్తోంది. హైదరాబాద్ టూ అయోధ్య విమాన సర్వీసులతో పాటు మరో రెండు సర్వీసులను సెప్టెంబర్ 27న నుంచి విమానయాన శాఖ ప్రారంభించింది. హైదరాబాద్ నుంచి అయోధ్య, కాన్పూర్, ప్రయాగరాజ్ ప్రాంతాలకు సెప్టెంబర్ 27శుక్రవారం నుంచి వరుసగా విమాన సర్వీసులు ప్రారంభించారు. దీంతో.. ఇక భక్తులు అయోధ్యకు కేవలం రెండున్నర గంటల్లోనే చేరుకునే అవకాశం లభించింది. సెప్టెంబర్ 27 నుంచి హైదరాబాద్ టూ అయోధ్యతో పాటు హైదరాబాద్ టూ కాన్పూర్‌కు.. వారానికి 4 రోజుల పాటు సేవలందించే విమాన సర్వీసులను విమానయాన శాఖ ప్రారంభించింది. వీటితో పాటు.. హైదరాబాద్ నుంచి ప్రయాగరాజ్, హైదరాబాద్ నుంచి ఆగ్రాకు వారానికి మూడు రోజులు అందుబాటులో ఉంటే విమాన సర్వీసులు సెప్టెంబర్ 28 నుంచి ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి ప్రయాగరాజ్, అయోధ్యకు వెళ్లే భక్తులు ఈ విమాన సర్వీసులు వినియోగించుకోవాలని కేంద్ర విమానయాన శాఖ సూచిస్తోంది. ఇక ఇప్పటికే హైదరాబాద్ నుంచి అగర్తాల, హైదరాబాద్ నుంచి జమ్మూకు విమాన సర్వీసులు కొనసాగుతుండగా.. ఇప్పుడు కొత్త సర్వీసులు కూడా ప్రారంభించింది.

## రూ. 51 కొట్టు.. మేకను పట్టు.. రెండు ఫుల్ బాటిల్స్,
## రెండు కడకనాథ్ కోళ్ళు, కాటన్ బీర్లు ఫ్రీ!




హైదరాబాద్ : దసరా పండగ సమీపిస్తుండటంతో అప్పుడే గ్రామాల్లో సందడి మొదలైంది. దసరా పండుగకు పలు వ్యాపార, వాణిజ్య సంస్థలు తమ వస్తువులపై ఆఫర్లు ప్రకటించడం సర్వసాధారణమే. కానీ ఈసారి గ్రామాలలో బంపర్ ఆఫర్లు నడు స్తున్నాయి. 51 రూపాయలు కొట్టు.. మేకను పట్టు, రెండు ఫుల్ బాటిల్స్, రెండు కడకనాథ్ నాటు కోళ్ళు, కాటన్ బీర్లు అంటూ సోషల్ మీడియాలో వెరైటీ ప్రచారం సాగుతోంది. తెలంగాణలో దసరా పండుగను చాలా గ్రాండ్ గా జరుపుకుంటారు. కొత్త బట్టలు సుక్క.. ముక్క లేనిదే నడవదు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పలు ప్రాంతాల్లో లక్కీ డ్రా పేరుతో విచిత్రమైన దసరా ఆఫర్లు కొనసాగుతున్నాయి. చిట్యాల, మర్రిగూడ, చౌటుప్పల్ తదితర ప్రాంతాల్లో సోషల్ మీడియాలో దసరా ఆఫర్లు సందడి చేస్తున్నాయి. గ్రామాల్లో కొందరు యువకులు 51 రూపాయలు కొట్టు.. మేకను పట్టుకో అని ప్రచారం చేస్తున్నారు. ఈ స్కీంలో 51 రూపాయలు చెల్లించి కూపన్ తీసుకుంటే.. కూపన్ల నుంచి డ్రా తీస్తారు. మొదటి బహుమతిగా పన్నెండు కిలోల మేక, రెండో బహుమతిగా రెండు లిక్కర్ బాటిళ్లు, మూడో బహుమతిగా మరో రెండు లిక్కర్ బాటిళ్లు, నాలుగో బహుమతిగా రెండు కడక్నాథ్ నాటు కోళ్లు, ఐదో బహుమతిగా కాటన్ బీర్లు ఇచ్చేట్లు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో వంద రూపాయలు కొట్టు.. మేకను పట్టు అంటూ సరికొత్త స్కీం ప్రారంభించారు. మొత్తంగా నల్గొండ జిల్లాలో దుమ్మురేపుతున్న ఈ ఆఫర్ రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలకు విస్తరించింది. మాయ లేదు మోసం లేదు.. పూర్తిగా లక్ అంటూ..లక్కీ డ్రా లో మీరే గెలుచు కుంటారు అంటూ పెద్ద ఎత్తున గ్రామాలలో దసరా ఆఫర్లు కొనసాగుతున్నాయి. అయితే 50 రూపాయలు, 100 రూపాయలేగా పోతే పోయేది.. వస్తే మాత్రం అంతకు మించిన విలువైనవి వస్తాయి.. అదృష్టం బాగుంటే మేకనే మన సొంతం అవుతుందని చాలా మంది దసరా సందర్భంగా అదృష్టాన్ని పరీక్షించు కుంటున్నారు. ఈ దసరా ప్రచారాలపై దసరా పండుగను కూడా సొమ్ము చేసుకుంటున్న సదరు లక్కీ డ్రా ల నిర్వాహకుల పైన పోలీసులు దృష్టి సారించారు.

## హైదరాబాద్‌లో వాల్ పెయింటింగ్స్ బ్యాన్..
## ఆదేశాలు జారీ చేసిన కమిషనర్ ఆమ్రపాలి



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పోస్టర్లు, వాల్ రైటింగ్స్‌పై పూర్తి స్థాయిలో నిషేధం కొన సాగించేలా చర్యలు తీసుకోవాలంటూ జీహెచ్ఎంసీ సర్క్యులర్ జారీ చేసింది. ఈ మేరకు డిప్యూటీ కమిషనర్లకు బల్దియా కమిషనర్ ఆమ్రపాలి సర్కులర్ విడుదల చేశారు. 2016లో గత ప్రభుత్వం ఏదైతే బ్యానర్లు వాల్ పెయింటింగ్స్‌పై నిషేధం ఇస్తూ తీసుకువచ్చినటువంటి సర్క్యులర్‌ను కఠినంగా పూర్తిస్థాయిలో అమలు చేయాలంటూ జీహెచ్ఎంసీ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. వెంటనే నగరవ్యాప్తంగా పూర్తిస్థాయిలో పోస్టర్స్ , అనధికారికంగా గోడల మీద రాత నిషేధిస్తూ చర్యలు తీసుకోవాలని డీసీలను బల్దియాను ఆదేశించింది. డిప్యూటీ కమిషనర్లు స్థానికంగా ఉన్న ప్రింటర్స్ యజమానుల తోటి సమావేశాలు నిర్వహించి దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఫిలిం థియేటర్ ఓనర్స్‌తో సైతం సమన్వయం చేసుకొని మూవీ పోస్టర్స్‌ను ఎక్కడపడితే అక్కడ అంటించకుండా చూడాలని, అనుమతి ఉన్నచోట మాత్రమే ప్రమోషన్లు చేసుకునేలా థియేటర్ ఓనర్స్‌కు సైతం అవగాహన కల్పించాలన్నారు. వాల్స్ మీద ఎలాంటి మూవీ పోస్టర్లను అంటించవద్దంటూ సూచనలు చేయాలన్నారు. ఒకవేళ అనధికారికంగా పోస్టర్లు, వాల్ పెయింటింగ్స్ కనిపిస్తే వెంటనే ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్షన్ తీసుకోవాలని, వారికి జరిమానా విధిస్తూ వాటిని తొలగించాలంటూ డిప్యూటీ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. గత ప్రభుత్వం 2016లో జీహెచ్ఎంసీలో తీసుకొచ్చిన సర్క్యులర్‌ను కఠినంగా అమలు చేసేలా డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలంటూ కమిషనర్ ఆమ్రపాలి ఆదేశించారు.

# నా మీద కోపంతో దేశానికి నష్టం చేయవద్దని కాంగ్రెస్ ను కోరుతున్నా

### ఢిల్లీలో బీజేపీ జాతీయ మండలి సమావేశాలు
### నేడు రెండో రోజు సమావేశాలకు కూడా హాజరైన ప్రధాని మోదీ
### వచ్చే 100 రోజులు బీజేపీకి ఎంతో కీలకమని వెల్లడి
### బీజేపీ కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లాలని సూచన




ఢిల్లీ: ఢిల్లీలో బీజేపీ జాతీయ మండలి సమావేశాలు నేడు రెండో రోజు కూడా కొనసాగాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఈ సమావేశాలకు హాజరై బీజేపీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... వచ్చే 100 రోజులు బీజేపీకి ఎంతో కీలకం అని స్పష్టం చేశారు. నవభారత్ నిర్మాణం కోసం అహర్నిశలు పని చేద్దాం అని పిలుపునిచ్చారు. బీజేపీ కార్యకర్తలు ప్రతి ఇంటికీ, ప్రతి ఓటరు వద్దకు వెళ్లాలని సూచించారు. బీజేపీకి ఎందుకు ఓటేయాలో ప్రతి ఒక్కరికీ వివరించాలని తెలిపారు. ఈసారి 400 సీట్లు దాటాలనే నినాదాన్ని జనంలోకి బలంగా తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. బీజేపీకి యువశక్తి, నారీ శక్తి, కిసాన్ శక్తి ప్రధాన బలం అని మోదీ పేర్కొన్నారు.

అధికారంలోకి రావాలన్న కోరిక తప్ప కాంగ్రెస్ వద్ద ఏముంది?

కాంగ్రెస్ చరిత్ర ఎలాంటిదో, ఏమిటో అందరికీ తెలుసు. కాంగ్రెస్ పార్టీ వారసత్వ రాజకీయాలకు పుట్టినిల్లు. దేశంలోని అనేక అనర్థాలకు కారణం కాంగ్రెస్ పార్టీయే. కాంగ్రెస్ ఏర్పాటు చేసిన కూటమికి దశ, దిశ లేదు. అధికారంలోకి రావాలన్న కోరిక తప్ప దేశాభివృద్ధికి కాంగ్రెస్ వద్ద అజెండా లేదు. దేశాభివృద్ధిపై దృష్టి పెట్టే తీరిక కాంగ్రెస్ పార్టీకి లేదు. దేశ రక్షణ, రక్షణ దళాల సామర్థ్యం పెంపు పైనా కాంగ్రెస్ పార్టీకి స్పష్టత లేదు. కాంగ్రెస్ ఎప్పుడూ మన సైనిక దళాల సామర్థ్యాన్ని శంకిస్తూ ఉంటుంది. నా మీద కోపంతో దేశానికి నష్టం చేయవద్దని కాంగ్రెస్ ను కోరుతున్నా.

ప్రతిపక్షాలుగా చెప్పుకునే పార్టీలన్నీ కుటుంబ పార్టీలే!

నిజాయతీని, సుపరిపాలనను ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారు. ప్రతిపక్షాలుగా చెప్పుకునే పార్టీలన్నీ కుటుంబ పార్టీలే. కుటుంబ పార్టీల్లో అధికారం వారసత్వంగా సంక్రమిస్తుంది. బీజేపీ వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకం. మెజారిటీలు, మైనారిటీలు కాదు... అణగారిన వర్గాల అభివృద్ధే మా లక్ష్యం. జీవితకాలంలో ఒక్కసారైనా కర్తార్ పూర్ సాహిబ్ చూడాలన్న సిక్కుల కల సాకారం చేసింది మేమే. పశ్చిమాసియా దేశాలతో మన సంబంధాలు మునుపటి కంటే బలోపేతం అయ్యాయి. పశ్చిమాసియా దేశాలు ఇప్పుడు మనకు సన్నిహిత మిత్ర దేశాలుగా ఉన్నాయి. పాకిస్థాన్ ను పక్కనబెట్టి పశ్చిమాసియాతో కొత్త సంబంధాలు నెలకొల్పాం. గతంలో చమురు దిగుమతి, కార్మికుల ఎగుమతికే పరిమితం అయ్యాం. పశ్చిమాసియా దేశాలు ఇప్పుడు భారత్ ను నిత్యం ఆహ్వానిస్తున్నాయి. పశ్చిమాసియా దేశాలకు టెక్నాలజీ, ఆహారం, ఆధునిక సేవల ఎగుమతులు మనవే.

ఎన్డీయే హ్యాట్రిక్ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు

ఎన్డీయే కూటమి వరుసగా మూడోసారి విజయం సాధించడం తథ్యం. మన విజయాన్ని ఏ శక్తి అడ్డుకోలేదు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే గెలుపుపై ఎవరికీ అనుమానం అక్కర్లేదు. రాజకీయ పండితులెవరికీ ఎన్డీయే విజయానికి కారణాలు దొరకవు. భిన్నత్వంలో ఏకత్వం అనేది మన మూలసూత్రం... ఆ దిశగానే పని చేస్తున్నాం. ఏక్ భారత్... శ్రేష్ఠ్ భారత్ అన్నదే మన నినాదం కావాలి. దేశాభివృద్ధి విషయంలో తూర్పు, పశ్చిమం, ఉత్తర, దక్షిణం అనే బేధం లేదు. సంపూర్ణ భారతం, సమృద్ధ భారతం అన్నదే మన లక్ష్యం.

ఈ పదేళ్లలో దేశం రూపురేఖలే మారిపోయాయి

గత పదేళ్లలో దేశ ముఖచిత్రమే మారిపోయింది. పదేళ్లలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు. భారతదేశ అభివృద్ధిని ప్రపంచమంతా గుర్తిస్తోంది. మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పోషణ్ అభియాన్ కింద గర్భిణులకు పోషకాహారం అందిస్తున్నాం. 10 కోట్ల మంది మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం. పదేళ్లలో 25 కోట్ల గృహాలకు మరుగుదొడ్లు నిర్మించాం. మూడు కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా మార్చాలని నిర్ణయించాం. మహిళల రక్షణ కోసం పటిష్టమైన చట్టాలు తీసుకువచ్చాం.

త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది

ఈ దేశ కలలు బీజేపీ, ఎన్డీయే కూటమి ప్రభుత్వంతోనే సాకారం అవుతాయి. భారత్ త్వరలో ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. ఆ మేరకు నేను హామీ ఇస్తున్నా. జీఎస్టీ వసూళ్లు రూ.11 లక్షల కోట్లకు పెరిగాయి. జీఎస్టీ ఆదాయంతో ఇంటింటికీ నీరు, గ్రామాలకు రోడ్లు వేశాం. పన్ను వసూళ్లు పెరిగేకొద్దీ జీవన ప్రమాణాల పెరుగుదలకు అవకాశం ఉంటుంది. మౌలిక వసతులు మెరుగుపడితేనే యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఉద్యోగస్వామ్యం పెరిగినప్పుడు ఆర్థిక వ్యవస్థలో చలనశీలత వేగవంతం అవుతుంది. ప్రజల ఆదాయం పెరిగినప్పుడే దారిద్ర్య విష వలయాన్ని ఛేదిస్తాం. శుద్ధ ఇంధన తయారీ రంగంలో యువతకు కోట్లాది ఉద్యోగాలు లభిస్తాయి. గ్రీన్ ఎనర్జీ, సోలార్ విద్యుత్ దేశానికి కొత్త ఆదాయ వనరుగా మారాయి. ఓడరేవుల ఆధారిత అభివృద్ధి దేశానికి అదనపు వనరులు చేకూర్చనుంది. ఓడరేవులు, పారిశ్రామిక పార్కుల అనుసంధానంతో ఎగుమతులు పెరుగుతాయి. సౌరశక్తి, శుద్ధ ఇంధనం దేశ దిగుమతుల భారాన్ని తగ్గించనున్నాయి.

బీజేపీ కార్యకర్తలు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న బీజేపీ జాతీయ కౌన్సిల్ సమావేశాల రెండోరోజు కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.

పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి బీజేపీ పార్టీ కార్యకర్తలు ఎంతో కష్టపడుతున్నారని మోదీ అ?న్నారు. వచ్చే వంద రోజులు ఎంతో కీలకమని తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారంతా 18వ లోక్‌సభ ఎన్నికలకు ఓటు వేయబోతున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని మోదీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

వచ్చే ఎన్నికల్లో అత్యధిక సీట్లు బీజేపీ గెలుస్తుందని మోదీ తెలిపారు. సబ్ కా సాత్.. సబ్ కా వికాసే బీజేపీ లక్ష్యమని ఆయన గుర్తుచేశారు. పార్టీ శ్రేణులు ప్రతి ఇంటికి, ప్రతి ఓటరు వద్దకు చేరుకోవాలని సూచించారు. నవ భారత్ నిర్మాణం కోసం అందరం కలిసి పనిచేద్దామని పీఎం మోదీ అన్నారు. గత పదేళ్లలో దేశ రూపరేఖలు మారాయని ప్రధాని మోదీ అన్నారు. బీజేపీ భారీ మేజార్టీతో మళ్లీ అధికారంలోకి రాబోతోందని తెలిపారు.

ఈ పదేళ్లలో అవినీతి రహిత పాలన అందించాని.. ఇంకా చాలా నిర్ణయాలు తీసుకోవల్సి ఉందన్నారు. తనకు రాజకీయాలు ముఖ్యం కాదని.. దేశమే ముఖ్యమని మోదీ అన్నారు. విపక్ష నేత కూడా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు 400 స్థానాలు వస్తాయని అంటున్నారని తెలిపారు.

దేశంలో ప్రభుత్వాలు మారుతుంటాయి.. కానీ వ్యవస్థలు అలాగే ఉంటాయని అన్నారు. అందుకే తమ పాలనలో పలు వ్యవస్థలను ప్రక్షాళన చేశామని తెలిపారు. ప్రతిపక్షాలవి అబద్ధపు వాగ్దానాలని.. తాము ఎన్నికల కోసం అబద్ధపు హామీలు ఇవ్వమని మోదీ స్పష్టం చేశారు. తాము తప్ప వికాస్ భారత్‌కు ఎవరూ హామీ ఇవ్వరని అ?న్నారు. అదే విధంగా 2029లో దేశంలో ఒలింపిక్స్ నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

ఇంకా... '400సీట్లు గెలిచేందుకు పార్టీ నేతలంతా కష్టపడి పని చేయాలి. మోదీ గ్యారెంటీ వికసిత్ భారత్. ఎన్డీఏ వల్లే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది. మోదీ 3.0లో దేశాన్ని ప్రపంచంలో మూడు ఆర్థిక వ్యవస్థగా పైకి తీసుకొస్తాం. ఈ పదేళ్ల కాలంలో 11వ నెంబర్‌లో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను ఐదో నెంబర్‌కి తీసుకొచ్చా. 25 కోట్ల ప్రజలను పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. పదేళ్లపాటు అవినీతి రహిత పాలన అందించాం.

... లోక్ సభ ఎన్నికల్లో 370 సీట్లు గెలవడమే లక్ష్యం. దేశ భవిష్యత్తుపై కాంగ్రెస్‌కు విజన్ లేదు. దేశ అస్థిరతకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కారణం. అవినీతి, వారసత్వ రాజకీయాలకు జనని కాంగ్రెస్. కులాల ఆధారంగా ప్రజలతను విభజించాలని కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతోంది. రానున్న రోజుల్లో ప్రతి లబ్ధిదారుని కలవాలి. నేను పంపే ఉత్తరాన్ని లబ్ధిదారులకు ఇవ్వాలి. పదేళ్ల పాలన, రానున్న ఐదేళ్ల మన విజన్ వారి చేతికి ఇవ్వాలి' అని ప్రధాని మోదీ తెలిపారు.

## సుప్రీంకోర్టుకు చేరిన తిరుమల లడ్డు వ్యవహారం..
## ఇంతకీ పిటిషన్లు ఎవరెవరు వేశారంటే..?



కలియుగ దైవంగా ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రపంచవ్యాప్తంగా భక్తులున్నారు. నిత్యం కోట్లాది రూపాయలు విలువ చేసే కానుకలు ఆయనకు అందుతూ ఉంటాయి. అత్యంత ఆదాయం కలిగిన ఆలయాల్లో తిరుమల మొదటి స్థానంలో ఉంటుందని చెప్పొచ్చు. వీటన్నింటికీ మించి స్వామివారి 'ప్రసాదం' లడ్డుకు ఎంతో విశిష్టత, ప్రాధాన్యత ఉంది. సామాన్యుడి నుంచి ప్రధాన మంత్రి వరకు ఈ లడ్డు ప్రసాదం కోసం వెంపర్లాడుతూ ఉంటారంటే అతిశయోక్తి కాదు..! స్వచ్ఛమైన ఆవు నెయ్యితో తయారయ్యే ఈ లడ్డు రుచి అలాంటిది. అలాంటి 'లడ్డు' ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారన్న వార్త ప్రపంచవ్యాప్త హిందూ సమాజాన్ని ఉలిక్కి పడేలా చేసింది. మరీ ముఖ్యంగా ఆ కల్తీకి పశువుల కొవ్వు, చేప నూనె, పంది కొవ్వు వంటివి కూడా ఉపయోగించారని సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం, అందుకు సాక్ష్యంగా గుజరాత్‌లోని నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు (%చీణణదీ%) ల్యాబ్ రిపోర్టును విడుదల చేయడం ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. గత ప్రభుత్వ హయాంలో మార్చిన టెండర్ నిబంధనలు, నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ పొందిన సంస్థల్లో తమిళనాడుకు చెందిన 'ఏఆర్ ఫుడ్స్' సరఫరా చేసిన నెయ్యిలో ఈ కల్తీ జరిగిందని ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం చెబుతోంది. ఇదంతా అబద్ధమని, టీటీడీకి సరఫరా చేసే నెయ్యిని పరీక్షించి నాణ్యత లేదని తేలితే వెనక్కి పంపించేలా అక్కడ ఏర్పాట్లు ఉన్నాయని, కల్తీ నెయ్యిని వినియోగించలేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (%ూ=జూ%) చెబుతోంది. అధికార, విపక్షాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల సంగతెలా ఉన్నా.. ఎంతో ప్రాశస్త్యం, విశిష్టత కల్గిన స్వామి వారి లడ్డు ప్రసాదం విషయంలో నిజానిజాలు నిగ్గు తేల్చాల్సిందేనని హిందూ సమాజం డిమాండ్ చేస్తోంది. కొందరు ఏకంగా సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి పిటిషన్లు కూడా దాఖలు చేశారు. అలా దాఖలైన 5 పిటిషన్లలో కొన్నింటిపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు వాటిని సోమవారం (సెప్టెంబర్ 30) నాటి విచారణ జాబితాలో చేర్చింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ జరపనుంది. ఇంతకీ ఆ 5 పిటిషన్లు ఏంటి? వాటిని దాఖలు చేసిందెవరు?

సురేశ్ ఖండేరావు చౌహాన్కే

లడ్డు వివాదం మొదలైన వెంటనే స్పందించిన వ్యక్తి సురేశ్ ఖండేరావు చౌహాన్కే. ఓ ప్రైవేట్ హిందీ ఛానెల్‌కు ఎడిటర్‌గా పనిచేస్తున్న సురేశ్ ఖండేరావు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు లేఖ రూపంలో పిటిషన్ (లెటర్ పిటిషన్) పంపించారు. అత్యంత పవిత్ర ఆలయంలో తయారయ్యే లడ్డు ప్రసాదంలో పశువుల కొవ్వు కలవడం రాజ్యాంగంలో 25, 26 అధికరణల ప్రకారం భక్తుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడంతో పాటు, మతస్వేచ్ఛకు విఘాతం కల్గించడమేనని లెటర్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణలో విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు.

సూర్జిత్ సింగ్ యాదవ్

'హిందూ సేన' సంస్థకు అధ్యక్షుడిగా ఉన్న సూర్జిత్ సింగ్ యాదవ్ తిరుపతి లడ్డు వ్యవహారంపై ఓ పిటిషన్ దాఖలు చేశారు. కల్తీ నెయ్యి అంశంపై స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ (%ూ%ు%) ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని కోరారు. నెయ్యిని పశువుల కొవ్వుతో కల్తీ చేయడం యావత్ హిందూ సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని, హిందువుల మనోభావాలు గాయపడ్డాయని తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

డా. సుబ్రమణియన్ స్వామి

స్వపక్షంపై పదునైన విమర్శలతో తరచు వార్తల్లో ఉండే సీనియర్ బీజేపీ నేత డా. సుబ్రమణియన్ స్వామి కూడా లడ్డు వివాదంపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హిందూ దేవాలయాలపై ప్రభుత్వాల పెత్తనం ఉండకూడదని, ఏ ఇతర మత సంస్థలపైనా ప్రభుత్వ పెత్తనం లేనప్పుడు హిందూ ఆలయాలపై మాత్రం ఎందుకని ప్రశ్నిస్తూ ఆయన గతంలోనూ ఓ పిటిషన్ దాఖలు చేశారు. హిందూ ఆలయాలకు ప్రభుత్వాల నుంచి విముక్తి కల్పించాలని ఆ పిటిషన్లో కోరారు. తాజా పిటిషన్‌లో సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే నెయ్యి కల్తీ జరిగిందంటూ వచ్చిన ల్యాబ్ రిపోర్టుపై సమగ్ర నివేదిక తెప్పించాలని కూడా పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కల్తీ వ్యవహారంపై 'తిరుమల తిరుపతి దేవస్థానం' (%ుణ%) స్థాయిలో అంతర్గతంగా తేల్చాల్సిందని, కానీ దీన్ని రాజకీయం చేస్తూ వెంకటేశ్వర స్వామివారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. టీటీడీకి సరఫరా చేసే నెయ్యి నాణ్యతలో విఫలమైతే దాన్ని వెనక్కు పంపే ఏర్పాటు ఉండాలని పేర్కొన్నారు. ఆయన కొన్ని మౌలిక ప్రశ్నలను లేవనెత్తారు.

శాంపిళ్లను ల్యాబ్ టెస్టింగ్ ఏజెన్సీ సేకరించిందా?

తిరస్కరించిన ట్యాంకర్ నుంచి శాంపిళ్లను సేకరించారా లేక ప్రసాదంలో వినియోగించిన నెయ్యి నుంచి శాంపిళ్లను సేకరించారా?

కల్తీ నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్ట్ సంస్థ ఏది?

సరఫరా చేస్తున్న నెయ్యిని పరీక్షించి కల్తీ జరిగిందని టీటీడీ ఎప్పుడు గుర్తించింది?

టీటీడీకి సరఫరా చేస్తున్న నెయ్యిలో కల్తీ జరిగిందన్న ల్యాబ్ రిపోర్టులను విడుదల చేయడంలో రాజకీయ జోక్యం అనుమతించదగినదా?

వైవీ సుబ్బారెడ్డి

సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసినవారిలో టీటీడీ మాజీ ఛైర్మన్, ప్రస్తుత వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి కూడా ఉన్నారు. కోర్టు పర్యవేక్షణలో నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసి ఈ లడ్డు ప్రసాదం కల్తీ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఆయన సుప్రీంకోర్టును కోరారు. అదే సమయంలో కల్తీ జరిగిందన్న ల్యాబ్ రిపోర్టుపై సమగ్ర వివరాలు కూడా అందజేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. టీటీడీకి సరఫరా చేసే నెయ్యి ట్యాంకర్ల నుంచి శాంపిళ్లను సేకరించి ల్యాబ్ టెస్టింగ్ చేసేలా అక్కడ ఒక వ్యవస్థ ఉందని, ఆ పరీక్షలో పాసైతే ట్యాంకర్ లోపలకి వస్తుందని, లేదంటే వెనక్కి తిరిగి పంపిచేస్తారని వివరించారు. ప్రాథమిక పరీక్షణలో నాణ్యత లేదని తేలితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ ట్యాంకర్‌ను లోపలకు అనుమతించే ప్రసక్తే ఉండదని పేర్కొన్నారు. అలాంటప్పుడు లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించారని చెప్పడం సరికాదని వైవీ సుబ్బారెడ్డి తన పిటిషన్లో ప్రస్తావించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లడ్డు ప్రసాదంలో పశువుల కొవ్వుతో కల్తీ జరిగిన నెయ్యిని వినియోగించారని చెప్పడంతో కోట్ల సంఖ్యలో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని సుబ్బారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటనకు, టీటీడీ ఈవో ప్రకటనకు మధ్య వ్యత్యాసం ఉందని కూడా పిటిషన్లో ప్రస్తావించారు. మరోవైపు జులై నెలలో ల్యాబ్ రిపోర్ట్ వస్తే, 2 నెలలపాటు మౌనం వహించి సెప్టెంబర్‌లో దాన్ని బహిర్గతం చేయడంపై కూడా సుబ్బారెడ్డి సందేహాలు లేవనెత్తారు.

డా. విక్రమ్ సంపత్, దుశ్యంత్ శ్రీధర్

లడ్డు ప్రసాదం వివాదంపై చరిత్రకారుడు డా. విక్రమ్ సంపత్, ఆధ్యాత్మికవేత్త దుశ్యంత్ శ్రీధర్ సంయుక్తంగా ఓ పిటిషన్ దాఖలు చేశారు. ఆలయాల నిర్వహణలో ప్రభుత్వాల జోక్యం, పెత్తనం నివారించాలంటూ పిటిషన్లో పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వాల నియంత్రణలో ఉన్న ఆలయాల విషయంలో జవాబుదారీతనం ఉండేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం ఈ 5 పిటిషన్లలో డా. సుబ్రమణియన్ స్వామి, వైవీ సుబ్బారెడ్డి, విక్రమ్ సంపత్ దాఖలు చేసిన పిటిషన్లు సోమవారం నాటి విచారణ జాబితాలో కనిపించాయి.